RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 153 | బుధవారం14 అక్టోబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



రాహుల్‌గాంధీకి సుప్రీంకోర్టులో

## ఊరట.. పరువు నష్టం కేసులో విచారణపై స్టే

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ప్రధాని నరేంద్ర మోదీపై చేసిన 'చౌకీదార్ చోర్ హై' వ్యాఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసులో ట్రయల్ కోర్టు విచారణపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. ఈ కేసులో రాహుల్ దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందించాలని మహారాష్ట్ర ప్రభుత్వానికి 4 వారాల గడువు విధిస్తూ.. నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

2



ఢిల్లీకి డార్క్ సూపర్‌హీరో

## అవసరం లేదు.. రాహుల్ గాంధీపై బీజేపీ సెటైర్లు..

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బ్యాట్‌మ్యాన్ మాస్క్ ధరించడంపై బీజేపీ వ్యంగ్యంగా స్పందించింది. ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి నేతలు నిర్వహించిన నిరసనలో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బ్యాట్‌మ్యాన్ మాస్క్‌లతో కనిపించారు. ఈ ఘటనపై బీజేపీ నేతలు వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 'ఢిల్లీకి డార్క్ సూపర్‌హీరో, రాబిన్ అవసరం లేదు' అంటూ కేంద్ర మంత్రి జయంత్ సింగ్ వ్యాఖ్యానించారు. అక్టోబర్ 12న ఢిల్లీలో ఇండియా కూటమి నేతలు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు.

2



జంతర్ మంతర్‌లో మొదలైన

## నిరసన.. పోలీసుల అదుపులో సీజేపీ నేతలు

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా చేపట్టిన నిరసనలో భాగంగా కాక్రోచ్ జనతా పార్టీ నాయకులు ఈరోజు ఉదయం జంతర్ మంతర్‌కు చేరుకున్నారు. సీజేపీ నేతలు అశుతోష్ రంకా, సౌరవ్ దాస్ నేతృత్వంలో నిరసనకారులు ఆందోళనలను చేపట్టారు. అయితే వీరిని ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారంటూ సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే సోషల్ మీడియాలో ఓ వీడియో పోస్ట్ చేశారు. ఆ వీడియోలో నిరసనకారులు బారికేడ్లు, గేట్లను దూకుతూ నిరసన ప్రదేశానికి వెళ్తున్నట్టు కనిపిస్తోంది. అయితే అక్కడ మోహరించి ఉన్న పోలీసులు వారిని వెంబడించారు.

2



అధికారం అజమాయిషీకి కాదు.. ప్రజలకు

# సాధికారత కల్పించాలి

టెక్నాలజీ, డేటా, నాలెడ్జ్, ఇన్నోవేషన్ అనేవి నేటి ప్రపంచంలో అత్యంత కీలక శక్తులు

హరిత ఇంధన రంగంలోనూ భారత్ గణనీయమైన వృద్ధి

స్వచ్ఛ ఇంధన రంగం కొత్త ఆర్థిక అవకాశాలకు మార్గం సుగమం

భారత్ ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లు లాంటిది

ప్రధాని నరేంద్ర మోదీ

టెక్నాలజీ, డేటా, నాలెడ్జ్, ఇన్నోవేషన్ అనేవి నేటి ప్రపంచంలో అత్యంత కీలక శక్తులని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వాటిని కొందరి ప్రయోజనాలకే పరిమితం చేయకుండా.. కోట్లాది మందికి కొత్త అవకాశాలు కల్పించేందుకు ఉపయోగించాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం బ్లూమ్‌బర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్‌లో మాట్లాడిన ఆయన.. పోటీకి బదులుగా సహకారం, నియంత్రణకు బదులుగా సాధికారత లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నప్పటికీ.. భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం బలమైన పునాదులపై నిలిచి ఉందని ఈ సందర్భగా మోదీ ప్రస్తావించారు.

2 లో..




'15 రోజుల్లో కారుణ్య

## నియామకాలు'..

సింగరేణి కార్మికులకు భట్టి విక్రమార్క గుడ్‌న్యూస్



సింగరేణి కార్మికులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుడ్ న్యూస్ చెప్పారు. సింగరేణిలో కారుణ్య నియామకాలు, కార్మికులకు ఇళ్ల స్థలాలకు సంబంధించి కీలక ప్రకటనలు చేశారు. ఈరోజు(మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణిలో 38,738 మంది పర్మనెంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు 29,715 మంది పని చేస్తున్నారని తెలిపారు.

2



2

## రైతుల నుంచి బలవంతంగా భూములను లాక్కుంటున్నారు : సబితా ఇంద్రారెడ్డి

హాస్టళ్ల టెండర్లలో రూ.66 కోట్ల

## గుడ్‌విల్?.. రేవంత్ ప్రభుత్వంపై హరీశ్‌రావు సంచలన ఆరోపణలు



అవినీతిమయమైన పీఎంయూ కేంద్రీకృత టెండర్లను వెంటనే రద్దు చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పాత పద్ధతిలోనే స్థానిక వెండర్ల ద్వారా ప్రభుత్వ హాస్టళ్లకు సరుకులు సరఫరా చేయాలని సూచించారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో సరుకుల సరఫరా కోసం తెచ్చిన కేంద్రీకృత పీఎంయూ టెండర్లను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని పట్టుబట్టారు.

2

రాహుల్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి

## ఓర్వలేక దుష్ప్రచారం.. బీజేపీపై ఎంపీ చామల ఫైర్

2



## డీఎస్సీ-2008 నియామకాలపై తెలంగాణ హైకోర్టు తీర్పు

హైదరాబాద్,

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ 2008 ఉద్యోగాల నియామకాలపై తెలంగాణ హైకోర్టు తీర్పును వెలువరించింది. జీవో నంబర్ 28ను ప్రభుత్వం సవరించిన విధానాన్ని తప్పుబడుతూ హైకోర్టులో డీఎస్సీ అభ్యర్థులు, బీఈడీ అభ్యర్థులు మూడు పిటిషన్‌లను దాఖలు చేశారు. వీటిపై సుదీర్ఘంగా విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం.. ఈ మూడు పిటిషన్లను డిస్మిస్ చేస్తూ తీర్పు ఇచ్చింది. 2008 డిసెంబర్ నాటి అసలు నోటిఫికేషన్ ప్రకారమే ఊజ-2008 ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించాలని పలువురు ఉద్యోగులు కోర్టును ఆశ్రయించారు. మరోవైపు నోటిఫికేషన్ విడుదలైన తరువాత జీవో నంబర్ 28ను జారీ చేసి రూల్ 7కు ప్రొవిజన్ జోడించడం సరైంది కాదని బీఈడీ అభ్యర్థులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే తెలంగాణ, ఏపీ విడిపోయిన తర్వాత ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నియాకాలను కొనసాగించాయని, ఎంపికైన అభ్యర్థులకు పోస్టింగ్‌లు కూడా ఇచ్చాయని.. ఈ పరిస్థితుల్లో జీవో నంబర్ 28ను సవరించడం అంశంపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేస్తూ.. మూడు రిట్ పిటిషన్లను కొట్టివేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు వెల్లడించింది.

# అధికారం అజమాయిషీకి కాదు.. ప్రజలకు సాధికారత కల్పించాలి

## టెక్నాలజీ, డేటా, నాలెడ్జ్, ఇన్నోవేషన్ అనేవి నేటి ప్రపంచంలో అత్యంత కీలక శక్తులు

## హరిత ఇంధన రంగంలోనూ భారత్ గణనీయమైన వృద్ధి

## స్వచ్ఛ ఇంధన రంగం కొత్త ఆర్థిక అవకాశాలకు మార్గం సుగమం

## భారత్ ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లు లాంటిది

## ప్రధాని నరేంద్ర మోదీ



ఇంటర్నెట్ డెస్క్:

టెక్నాలజీ, డేటా, నాలెడ్జ్, ఇన్నోవేషన్ అనేవి నేటి ప్రపంచంలో



అత్యంత కీలక శక్తులని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వాటిని కొందరి ప్రయోజనాలకే పరిమితం చేయకుండా.. కోట్లాది మందికి కొత్త అవకాశాలు కల్పించేందుకు ఉపయోగించాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం బ్లూమ్‌బర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్‌లో మాట్లాడిన ఆయన.. పోటీకి బదులుగా సహకారం, నియంత్రణకు బదులుగా సాధికారత లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నప్పటికీ.. భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం బలమైన పునాదులపై నిలిచి ఉందని ఈ సందర్భగా మోదీ ప్రస్తావించారు. దీంతో 2026-27 ఆర్థిక ఏడాది తొలి త్రైమాసికంలో జీడీపీ వృద్ధి 7.8 శాతంగా నమోదైందని పేర్కొన్నారు. హరిత ఇంధన రంగంలోనూ భారత్ గణనీయమైన వృద్ధిని సాధించిందన్నారు. 2014లో దేశ పునరుత్పాదక ఇంధన సామర్థ్యం సుమారు 75 గిగావాట్లుగా ఉండగా.. ప్రస్తుతం అది 300 గిగావాట్లకు ఎగబాకిందని చెప్పుకొచ్చారు. దీంతో స్వచ్ఛ ఇంధన రంగం కొత్త ఆర్థిక అవకాశాలకు మార్గం సుగమం చేస్తోందని తెలిపారు మోదీ.

### ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లు

భారత్ ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లు లాంటిదని అభివర్ణించిన మోదీ.. దేశంలో 100కు పైగా భాషలు, సుమారు 80 వేల వార్తాపత్రికలు, ప్రచురణలు, వెయ్యికి పైగా శాటిలైట్ టీవీ ఛానళ్లు ఉన్నాయని తెలిపారు. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా అకౌంట్లలోనూ 50 కోట్ల మందికి భారతీయులు చురుగ్గా ఉంటున్నారని వివరించారు. వ్యక్తుల భిన్నాభిప్రాయాలను బహిరంగంగా చర్చించుకునేందుకు డిజిటల్ టెక్నాలజీ ఎంతగానో దోహదపడుతోందన్నారు.

### ప్రజల సాధికారతే లక్ష్యం

ప్రభుత్వానికి అధికారం ఉన్నప్పటికీ.. అజమాయిషీ చెలాయించడం, ప్రజలను వ్యవస్థపై ఆధారపడేలా చేయడం దాని లక్ష్యం కాకూడదని మోదీ పేర్కొన్నారు. బదులుగా వారిని మరింత బలోపేతం చేసి, సాధికారత కల్పించి ఎదిగేలా చేయడానికి అది ఉపయోగపడాలని.. ప్రస్తుతం భారత్ అదే మార్గంలో పయనిస్తోందని తెలిపారు. ఈ క్రమంలో పదేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారన్న ఆయన.. ఇది ప్రపంచంలోని అనేక దేశాల జనాభా కంటే ఎక్కువ అని పేర్కొన్నారు.

# రాహుల్‌గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట.. పరువునష్టం కేసులో విచారణపై స్టే

ఇంటర్నెట్ డెస్క్:

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ప్రధాని నరేంద్ర మోదీపై చేసిన 'చౌకీదార్ చోర్ హై' వ్యాఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసులో ట్రయల్ కోర్టు విచారణపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. ఈ కేసులో రాహుల్ దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందించాలని మహారాష్ట్ర ప్రభుత్వానికి 4 వారాల గడువు విధిస్తూ.. నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కాగా.. 2018లో రాఫెల్ యుద్ధ విమానాల ఒప్పందంపై జరిగిన రాజకీయ వివాదం నేపథ్యంలో రాజస్థాన్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రధాని మోదీని ఉద్దేశించి రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. దీనిపై బీజేపీ నేత మహేశ్ శ్రీశ్రీమల్ పరువు నష్టం దావా వేశారు. ఈ పిటిషన్‌పై ముంబైలోని గిర్గావ్ మేజిస్ట్రేట్ కోర్టు 2019లో విచారణ చేపట్టింది. అయితే.. ఆ కేసును కొట్టివేయాలంటూ రాహుల్ పిటిషన్ దాఖలు చేయగా.. దానిని బాంబే హైకోర్టు ఇటీవల తిరస్కరించింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తాజాగా ట్రయల్ కోర్టు విచారణపై స్టే విధిస్తూ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది.

# ఢిల్లీకి డార్క్ సూపర్‌హీరో అవసరం లేదు.. రాహుల్ గాంధీపై బీజేపీ సెటైర్లు..

ఇంటర్నెట్ డెస్క్:

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బ్యాట్‌మ్యాన్ మాస్క్ ధరించడంపై బీజేపీ వ్యంగ్యంగా స్పందించింది. ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి నేతలు నిర్వహించిన నిరసనలో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బ్యాట్‌మ్యాన్ మాస్కులతో కనిపించారు. ఈ ఘటనపై బీజేపీ నేతలు వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 'ఢిల్లీకి డార్క్ సూపర్‌హీరో, రాబిన్ అవసరం లేదు' అంటూ కేంద్ర మంత్రి జయంత్ సింగ్ వ్యాఖ్యానించారు. అక్టోబర్ 12న ఢిల్లీలో ఇండియా కూటమి నేతలు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సుప్రీంకోర్టు వైపు ర్యాలీ చేపట్టారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ఈ ప్రదర్శనలో కొందరు యువకులు బ్యాట్‌మ్యాన్ మాస్కులు ధరించి పాల్గొన్నారు. వారి వద్ద ఉన్న మాస్క్‌ను రాహుల్ గాంధీ తీసుకుని ధరించారు. బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు కూడా రాహుల్ మాస్క్ ఇచ్చారు. ఈ దృశ్యాలు సోషల్ మీడియాల ద్వారా విస్తృతంగా ప్రచారంలోకి వచ్చాయి. బ్యాట్‌మ్యాన్ కథల్లో గోథమ్ సిటీ నేరాలతో సతమతమయ్యే కల్పిత నగరం . అక్కడి ప్రజలను రక్షించే సూపర్‌హీరోగా బ్యాట్‌మ్యాన్‌ను చూపిస్తారు. ఈ నేపథ్యాన్ని ప్రస్తావిస్తూ కేంద్ర మంత్రి జయంత్ సింగ్ సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో స్పందించారు. 'ఢిల్లీ గోథమ్ కాదు. మాకు డార్క్ సూపర్‌హీరో, రాబిన్ అవసరం లేదు' అని ఆయన వ్యాఖ్యానించారు. బ్యాట్‌మ్యాన్‌కు సహాయకుడిగా ఉండే రాబిన్‌ను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు.

# జంతర్ మంతర్‌లో మొదలైన నిరసన.. పోలీసుల అదుపులో సీజేపీ నేతలు

ఇంటర్నెట్ డెస్క్:

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా చేపట్టిన నిరసనలో భాగంగా కాక్రోచ్ జనతా పార్టీ నాయకులు ఈరోజు ఉదయం జంతర్ మంతర్‌కు చేరుకున్నారు. సీజేపీ నేతలు అశుతోష్ రంకా, సౌరవ్ దాస్ నేతృత్వంలో నిరసనకారులు ఆందోళనలను చేపట్టారు. అయితే వీరిని ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారంటూ సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే సోషల్ మీడియాలో ఓ వీడియో పోస్ట్ చేశారు. ఆ వీడియోలో నిరసనకారులు బారికేడ్లు, గేట్లను దూకుతూ నిరసన ప్రదేశానికి వెళ్తున్నట్టు కనిపిస్తోంది. అయితే అక్కడ మోహరించి ఉన్న పోలీసులు వారిని వెంబడించారు. దీంతో నిరసనకారులు 'భారత్ మాతకు జై', 'ఇంక్విలాబ్ జిందాబాద్' అంటూ నినాదాలు చేశారు. చివరికి పోలీసులు వీరిని అదుపులోకి తీసుకున్నారు.అశుతోష్ రంకా, సౌరవ్ దాస్ సహా నిరసన కారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని అభిజీత్ దీప్కే వెల్లడించారు. అలాగే జంతర్ మంతర్‌లో ప్రజా నిరసనలపై నిషేధం విధించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. భద్రతా కారణాల దృష్ట్యా అక్కడ నిరసన కార్యక్రమాలను నిర్వహించడాన్ని కేంద్రం నిషేధించిన విషయం తెలిసిందే. జంతర్ మంతర్‌కు బదులు రామ్‌లీలా మైదానం, బురాడీ మైదాన్, సీబీడీ గ్రౌండ్‌లలో నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించింది.

# రాహుల్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక దుష్ప్రచారం.. బీజేపీపై ఎంపీ చామల ఫైర్

ఢిల్లీ,

బీజేపీపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాహుల్ గాంధీపై చేస్తున్న దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈరోజు(మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. లోక్‌సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జనహిత యాత్రకు ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘాన్ని జ్ఞానేశ్ కుమార్ ఏ విధంగా దుర్వినియోగం చేశారో రాహుల్ గాంధీ చెప్పారని తెలిపారు. బీజేపీ చీప్ పాలిటిక్స్ చేస్తోందని విరుచుకుపడ్డారు. కర్ణాటక సీఎం డీకే.శివకుమార్‌ను రాహుల్ సెక్యూరిటీ తోసేశారని బీజేపీ దుష్ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాహుల్ గాంధీకి వస్తున్న ప్రజాదరణ చూసి తట్టుకోలేక బీజేపీ దుష్ప్రచారం మొదలు పెట్టిందని ఎంపీ ఆరోపించారు. రాహుల్ ర్యాలీలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు, ఇండియా కూటమి ముఖ్య నేతలు పాల్గొన్నారని తెలిపారు. సామాన్య కార్యకర్తలతో నడవాలని రాహుల్ గాంధీ భావిస్తారని.. సెక్యూరిటీ వాళ్లకు ఆయన భద్రత ముఖ్యమన్నారు. కర్ణాటక బీజేపీ, అదే విధంగా బీజేపీ సోషల్ మీడియా చిల్లర రాజకీయాలు మానుకోవాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హితవుపలికారు.

# '15 రోజుల్లో కారుణ్య నియామకాలు'..

## సింగరేణి కార్మికులకు భట్టి విక్రమార్క గుడ్‌న్యూస్

హైదరాబాద్,

సింగరేణి కార్మికులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుడ్ న్యూస్ చెప్పారు. సింగరేణిలో కారుణ్య నియామకాలు, కార్మికులకు ఇళ్ల స్థలాలకు సంబంధించి కీలక ప్రకటనలు చేశారు. ఈరోజు(మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణిలో 38,738 మంది పర్మనెంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు 29,715 మంది పని చేస్తున్నారని తెలిపారు. వారి సంక్షేమం కోసం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. సింగరేణిలో కారుణ్య నియామకాలను 15 రోజుల్లో పూర్తి చేస్తామని ప్రకటించారు. మారుపేర్ల అంశానికి సంబంధించి 15 రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. మెడికల్ ఇన్‌వ్యాలిడేషన్ కోసం కార్మికులు కొత్తగూడెం వెళ్లాల్సి వస్తోందని.. ఇకపై సింగరేణిలో ఏరియా ఆస్పత్రుల్లోనే మెడికల్ ఇన్‌వ్యాలిడేషన్ పరీక్షలు చేసే సౌకర్యాన్ని కల్పించనున్నట్లు తెలిపారు.కరోనా సమయంలో విధులకు హాజరుకాకుండా డిస్మిస్ అయిన వారిని విధుల్లోకి తీసుకోవాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం వెల్లడించారు. వన్ టైమ్ ఆప్షన్ కింద వారికి అవకాశం ఇస్తున్నట్లు చెప్పారు. సింగరేణికి చెందిన 1250 ఎకరాల్లో జీవో 76 ప్రకారం అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇస్తామన్నారు. ఇప్పటికే ఆక్రమణలో ఉన్న వారిలో అర్హులకు పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. హౌసింగ్ కాలనీ నిర్మించి కార్మికులకు అందిస్తామని.. కార్మికుల సొంత ఇంటి కలను నిజం చేస్తామని చెప్పారు. నెహ్రూ హౌసింగ్ కాలనీ పేరిట ఇళ్ల నిర్మాణం చేపడతామన్నారు.ఏరియా హాస్పిటల్స్‌ను కార్పొరేట్ హాస్పిటల్స్‌కు దీటుగా అభివృద్ధి చేస్తామని భట్టి స్పష్టం చేశారు. సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్లు పనిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. సింగరేణి ప్రాంతాల్లో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

మానవీయకోణంలో నిర్ణయం: మంత్రి శ్రీధర్ బాబు

సింగరేణి కార్మికుల ప్రయోజనాల కోసం మానవీయ కోణంలో తాము నిర్ణయం తీసుకున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. సింగరేణి కార్మికులను బీఆర్ఎస్ దోపిడీ చేసిందని ధ్వజమెత్తారు. సింగరేణి ఎన్నికలు వస్తేనే బీఆర్ఎస్‌కు కార్మికులు గుర్తుకువస్తారా అని ప్రశి?ంచారు. మారు పేర్ల విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు నిర్ణయం తీసుకోలేదని నిలదీశారు. కాంట్రాక్టు కార్మికుల ప్రయోజనాల గురించి బీఆర్ఎస్ ఏనాడు ఆలోచించలేదని విమర్శించారు. 3389 పోస్టులు సింగరేణిలో భర్తీ చేశామని.. 4237 కారుణ్య నియామకాలు చేపట్టామని తెలిపారు. కోటి రూపాయల బీమా కల్పించి కార్మికులకు అండగా నిలబడ్డామని ఉద్ఘాటించారు. మరోసారి కార్మికులను మోసం చేసేందుకు బీఆర్ఎస్ కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు కార్మికుల సమస్యలను గులాబీ పార్టీ ఎందుకు పరిష్కరించలేదని మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించారు.

# రైతుల నుంచి బలవంతంగా భూములను లాక్కుంటున్నారు: సబితా ఇంద్రారెడ్డి

హైదరాబాద్,

తెలంగాణలో రైతులకు ప్రభుత్వం భరోసా ఇవ్వడం లేదంటూ ప్రభుత్వంపై మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులను పంటలు వేసుకోవద్దని అంటున్నారని మండిపడ్డారు. రైతులకు కరెంటు, సాగు నీళ్లు ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. తాగు నీరు ఇచ్చే పరిస్థితి రాష్ట్రంలో లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మెట్రో టెండర్లను రద్దు చేసిందన్నారు. కొత్తగా బుల్లెట్ ట్రైన్లు తీసుకువస్తామని అంటున్నారని.. బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ ఖరారు కాలేదని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారని తెలిపారు.అలైన్‌మెంట్ ఖరారు కాకుండా భూ సేకరణ చేస్తే చట్టవిరుద్ధమని కేంద్ర మంత్రి చెప్పారని సబిత తెలిపారు. ఏ ఉద్దేశంతో బహదూర్‌గూడ భూములను తీసుకున్నారని ప్రశ్నించారు. రైతుల నుంచి బలవంతంగా భూములను లాక్కుంటున్నారని ఆరోపించారు. కొండగల్ నియోజకవర్గంలో రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని అన్నారు. ఓట్లు వేసిన నియోజకవర్గ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు.ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో నలుమూలలా వేల ఎకరాల భూములు తీసుకుంటున్నారని మాజీ మంత్రి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి భూదాహం ఎందుకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కొత్వాల్ గూడ నుంచి కొడంగల్‌కు కొత్త రోడ్డు ఎందుకు వేస్తున్నారని నిలదీశారు. భూములు అమ్మి పాలన చేయాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారని విమర్శించారు. నాదర్ గుల్ భూములు ప్రభుత్వ భూములని.. కానీ వాటిని ప్రైవేటు వాళ్లు వచ్చి ఆక్రమిస్తున్నారన్నారు. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని సబితా ఇంద్రారెడ్డి హితవుపలికారు.

# హాస్టళ్ల టెండర్లలో రూ.66 కోట్ల గుడ్‌విల్?.. రేవంత్ ప్రభుత్వంపై హరీశ్‌రావు సంచలన ఆరోపణలు

హైదరాబాద్,

అవినీతిమయమైన పీఎంయూ కేంద్రీకృత టెండర్లను వెంటనే రద్దు చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పాత పద్ధతిలోనే స్థానిక వెండర్ల ద్వారా ప్రభుత్వ హాస్టళ్లకు సరుకులు సరఫరా చేయాలని సూచించారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో సరుకుల సరఫరా కోసం తెచ్చిన కేంద్రీకృత పీఎంయూ టెండర్లను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని పట్టుబట్టారు. గతంలో మాదిరిగానే పాఠశాలను ఒక యూనిట్‌గా తీసుకుని, డిస్ట్రిక్ట్ పర్చేస్ కమిటీ (ఙూజ) ద్వారా స్థానిక వెండర్లకే నిత్యావసర సరుకుల సరఫరా బాధ్యతలు అప్పగించాలని సూచించారు.

విద్యార్థుల కడుపు కొడుతున్నారు.. పాత విధానాన్ని కొనసాగించడం ద్వారా జీవనోపాధి కోల్పోతున్న వేలాదిమంది చిరు వ్యాపార కుటుంబాల భవిష్యత్తును కాపాడటంతో పాటు, విద్యార్థులకు నాణ్యమైన, తాజా సరుకులు అందుతాయని హరీశ్‌రావు వెల్లడించారు.

# ఎమ్మెల్సీ బరిలో సర్వోత్తమ రెడ్డి.. విజయానికి యశస్విని రెడ్డి శుభాకాంక్షలు



**హైదరాబాద్, అక్టోబరు 13 (అన్వేషనేత్రం):**

ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. యశస్విని రెడ్డి నివాసంలో జరిగిన ఈ భేటీలో నాయకులు ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా సర్వోత్తమ రెడ్డికి యశస్విని రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన విజయం సాధించాలని యశస్విని రెడ్డి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ సమావేశం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

## గుడిపల్లిలో ఘనంగా దుర్గామాత నవరాత్రులు: అన్నదానం చేసిన డాక్టర్ పాల్వాయి వెంకటరెడ్డి



**గుడిపల్లి (మండల కేంద్రం ):**

గుడిపల్లి మండల కేంద్రంలోని బీసీ కాలనీలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. దుర్గామాత నవరాత్రుల్లో భాగంగా రెండవ రోజు ఉత్సవాలను పురస్కరించుకుని కాలనీలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సూర్య హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు (వీణ), డాక్టర్ పాల్వాయి వెంకటరెడ్డి స్వయంగా ప్రారంభించి, పర్యవేక్షించారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.



ఈ అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, సూర్య హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ (వీణ) డాక్టర్ పాల్వాయి వెంకటరెడ్డి స్వయంగా ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. దుర్గామాత నవరాత్రుల సందర్భంగా స్థానిక భక్తులకు, కాలనీ వాసులకు ఈ సేవా కార్యక్రమం ద్వారా ఆయన భోజన వసతి కల్పించారు.



**న్యూఢిల్లీ**

ా×= ప్రక్రియలో భాగంగా బిజెపి ప్రభుత్వంతో కుమ్మక్కై సామాన్య ప్రజల ఓటును తొలగించిన విధానాన్ని ఖండిస్తూ ఎన్నికల కమిషన్ రాజనమచేయాలని డిమాండ్ చేస్తూ
రాహుల్ గాంధీ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీలో పాల్గొన్న
రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారు
నల్గొండ జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ లతో కలిసి ఎన్నికల కమిషన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన ర్యాలీలో పాల్గొన్న
ౠజజ ఉపాధ్యక్షులు గౌరవ శ్రీ కొండేటి మల్లయ్య గారు

“పదవులు మారవచ్చు కానీ నా సేవా గుణం మారదు ఎంత ఎదిగినా ఒదిగి ఉంటూ నా ప్రాంత ప్రజల గుండెల్లో కొలువై ఉండటమే నా ఆశయం. ఉన్నత స్థాయిలో ఉన్నా నా ఆలోచన, నా ఆరాటం అంతా నా పీఏ పల్లి, గుడిపల్లి మండలాల ప్రజల కోసమే

ఈ గడ్డ నాకిచ్చిన గుర్తింపునకు నిరంతర సేవ సమగ్ర అభివృద్ధే నేను ఇచ్చే గురుదక్షిణ విద్య, వైద్యం, ఉపాధి రంగాలలో మన ఉమ్మడి మండలాలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు మీ బిడ్డగా, మీ సేవకుడిగా మీ ఆశీర్వాదం కోసం వస్తున్నాను

డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డిలి అప్ కమింగ్ జడ్పీటీసీ ఎంపీపీ అభ్యర్థి








ఈరోజు ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి నివాసంలో... తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారితో... మానుకొండూర్ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ఎస్సీ విభాగం చైర్మన్ శ్రీ కవంపల్లి సత్యనారాయణ గారితో మరియు పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారితో కలిసి హైమా తెలంగాణ రాష్ట్ర మహిళ నాయకురాలు నిన్న ఢిల్లీలో జరిగిన మహా ధర్నా పాల్గొని విజయవంతమైన సందర్భంగా వారికి కలిసి అభినందనలు తెలియజేయడం జరిగింది.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోండి

ఫాం- 18 ద్వారా 2023 నవంబర్ నాటికి డిగ్రీ, లేదా దానికి సమానమైన దిప్లమా పూర్తి చేసిన వారు సెప్టెంబర్ 28 నుండి ఓటరుగా నమోదు చేసుకోండి
చివరి తేదీ నవంబర్ 6, అభ్యర్థి కచ్చితంగా వరంగల్, ఖమ్మం, నల్గొండ పరిధిలోని పౌరుడై ఉండాలి కావలసిన సర్టిఫికెట్ లువఓటర్ ఐడి కార్డు ఎపిక్ ఆధార్ కార్డుడిగ్రీ గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్పాస్పోర్ట్ సైజ్ ఫోటో మొబైల్ నంబర్







# ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య.

ఢిల్లీ: కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా రెండో రోజు ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని తెలంగాణ రాష్ట్రం నుంచి ఢిల్లీకి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు మర్యాదపూర్వకంగా



కలిశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారు పాల్గొన్నారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు, ఓట్ల చోరీకి సంబంధించిన ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకతను నిర్ధారించాలని, ప్రతి పౌరుడి ఓటు హక్కుకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఓట్ల చోరీ ఆరోపణలపై తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ నేపథ్యంలో సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ తమ నిరసనను కొనసాగించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, స్వేచ్ఛాయుతమైన మరియు పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ నిరసన కార్యక్రమాల్లో బీర్ల అయిలయ్య గారు పాల్గొని పార్టీ నాయకులకు మద్దతు తెలిపారు.








RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# 'ఓటు' ఉద్యమంలో అగ్రహీరోల అడ్రెసెక్కడ?!




రోడ్ల మీద ప్రజాస్వామ్య రక్షణ కోసం పోరాడుతున్న, నెత్తురోడుతున్న యువకులా? వెండితెర వెనుక మౌనంగా, చిద్విలాసంగా ఉన్న అగ్రహీరోలా? భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. ఈ ప్రజాస్వామ్యానికి ప్రాణం రాజ్యాంగం. రాజ్యాంగానికి జీవం ప్రజల సార్వభౌమాధికారం. ఆ సార్వభౌమాధికారానికి అత్యంత శక్తిమంతమైన వ్యక్తీకరణ ఓటు హక్కు. అలాంటి ఓటు హక్కు పరిరక్షణపైనే ప్రశ్నలు తలెత్తుతున్నప్పుడు, దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య వ్యవస్థల పనితీరుపై ఆందోళనలు వ్యక్తమవుతున్నప్పుడు, యువతరం రోడ్ల మీదకు వచ్చి పోరాడుతున్నప్పుడు ఒక ప్రశ్న మనల్ని వెంటాడుతోంది. నిజమైన హీరోలు ఎవరు? ప్రజల కోసం పోరాడుతున్న యువతనా? లేక వెండితెర మీద ప్రజల కోసం పోరాడే పాత్రలు పోషిస్తూ, నిజజీవితంలో మౌనంగా ఉంటున్న సూపర్ స్టార్లా? ఓటు అనేది ఎన్నికల రోజున వేసే ఒక ముద్ర మాత్రమే కాదు. అది పౌరుడి అస్తిత్వానికి రాజ్యాంగం ఇచ్చిన గుర్తింపు. పాలకులను ఎన్నుకునే హక్కు, అధికారాన్ని ప్రశ్నించే శక్తి, నచ్చని పాలనను మార్చే అవకాశం. అలాంటి ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. వివిధ రాష్ట్రాల ముసాయిదా జాబితాల్లో కోట్లాది పేర్లు మాయమవ్వడం లేదా చేర్చకపోవడంపై అనుమానాలు తలెత్తాయి. వాటిలో మరణించినవారు, వలస వెళ్లినవారు, డూప్లికేట్ ఓటర్లు ఎంత మంది? అర్హులైనప్పటికీ జాబితాల్లో చోటు కోల్పోయినవారు ఎంత మంది? ఈ ప్రశ్నలకు పారదర్శకమైన సమాధానాలు లభించడం ప్రజాస్వామ్యానికి అవసరం. ఎన్నికలసమాచారం చూడండి దేశ చరిత్రలో మరో చీకటి అధ్యాయం ఈ పరిణామాల నేపథ్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో యువత, విద్యార్థులు, పౌర సమాజ కార్యకర్తలు నిరసనలకు దిగుతున్నారు. నెహా బోరా వంటి యువ నాయకులు, జెంజీ కార్యకర్తలు, సిజెపికి చెందిన అభిజిత్ దీప్కే వంటి వారు ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం తమ గొంతును వినిపిస్తున్నారు. నిర్బంధాలు, లాఠీచార్జీల దెబ్బలు, గాయాలు, అరెస్టుల మధ్య కూడా తమ పోరాటాన్ని విరమించడానికి, ప్రశ్నలను వెనక్కి తీసుకోవడానికి సిద్ధపడటం లేదు. రాజ్యాంగ తెలుసుకోండి ఏథిక్స్ కోర్సులు వీళ్ల దగ్గర కోట్ల రూపాయల ఆస్తులు లేవు. వందల కోట్ల పారితోషికాలు తీసుకోరు. భారీ అభిమాన సంఘాలు లేవు. విలాసవంతమైన కారవాన్లు, భద్రతా సిబ్బంది దండులు లేవు. కానీ వీళ్ల దగ్గర ఒకటి ఉంది.. ప్రజాస్వామ్యం కోసం నిలబడే ధైర్యం. తమ భవిష్యత్తు ఏమవుతుందో తెలియకపోయినా ప్రశ్నించే తెగువ. తమ హక్కుల కోసం మాత్రమే కాకుండా, దేశంలోని ప్రతి పౌరుడి హక్కుల గురించి ఆలోచించే బాధ్యత. రాజ్యాంగం పట్ల నిబద్ధత. అందుకే, ఈ రోజు రోడ్లమీద నిలబడిన యువతే నిజమైన హీరోలు. వీళ్లు రీల్ హీరోలు కాదు.. రియల్ హీరోలు! రీల్ హీరోలు ఎక్కడ? ప్రజల అభిమానంతో ఎదిగి, కోట్లాది రూపాయల పారితోషికాలు సంపాదిస్తున్న బాలీవుడ్ సూపర్ స్టార్లు ఎక్కడ? అమితాబ్ బచ్చన్, షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, ఆమిర్ ఖాన్ వంటి అగ్రనటులు ఏమంటున్నారు? దక్షిణాదిలో మహేశ్ బాబు, రామ్‌చరణ్, జూనియర్ ఎన్టీఆర్, తమిళంలో సూర్య, మలయాళం, కన్నడ చిత్ర పరిశ్రమల్లోని ప్రముఖ నటులు ఏం చేస్తున్నారు? ఇది వారిపై వ్యక్తిగత ద్వేషంతో వేస్తున్న ప్రశ్న కాదు. వారిని హీరోలుగా నిలబెట్టిన ప్రజల తరఫున అడుగుతున్న ప్రశ్న. వారి సినిమాలకు టికెట్లు కొన్నది ఎవరు? థియేటర్ల ముందు క్యూల్లో నిలబడింది ఎవరు? వారి పోస్టర్లకు క్షీరాభిషేకాలు చేసింది ఎవరు? వారి విజయాలను తమ విజయాలుగా భావించింది ఎవరు? సామాన్య ప్రజలే కదా! మరి ఆ ప్రజల ఓటు హక్కు గురించి దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్నప్పుడు, ప్రజాస్వామ్యంపై ఆందోళనలు వ్యక్తమవుతున్నప్పుడు, యువత నిరసనలు తెలుపుతున్నప్పుడు.. ప్రజాదరణ పొందిన ఈ ప్రముఖుల నుంచి కనీసం ఒక సంఘీభావ ప్రకటన ఆశించడం తప్పా? రోడ్డుమీదకు రావడం సాధ్యం కాకపోవచ్చు. రాజకీయ నిరసనల్లో పాల్గొనడం ఇష్టం లేకపోవచ్చు. కానీ ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడుతున్న యువతకు మా సంఘీభావం అని ఒక ప్రకటన చేయడం కూడా సాధ్యం కాదా? గాయపడుతున్న యువత పట్ల మానవీయ సానుభూతి, ఆందోళన వ్యక్తం చేయడం కూడా కష్టమేనా? వారి మౌనానికి కారణాలు మనకు తెలియవు. భయమా, వృత్తిపరమైన పరిమితులా, వ్యక్తిగత నిర్ణయమా అన్నది ఊహించి తీర్పు చెప్పలేం. కానీ ప్రజల అభిమానంతో విస్తృతమైన ప్రభావాన్ని సంపాదించుకున్న ప్రముఖులను వారి సామాజిక బాధ్యత గురించి ప్రశ్నించే హక్కు ప్రజలకు ఉంది. సినిమాలుచూడండి మరిన్ని కనుగొనండి కెరీర్ కౌన్సెలింగ్ దినపత్రికలు చదవండి స్థానిక వార్తలు చదవండి సినిమాల్లో హీరో వ్యవస్థను ప్రశ్నిస్తాడు. కార్మికుల పక్షాన నిలబడతాడు. పేదల కోసం పోరాడతాడు. అన్యాయాన్ని ఎదిరిస్తాడు. అధికారాన్ని సవాలు చేస్తాడు. ఆ సన్నివేశాలకు థియేటర్లు చప్పట్లతో మారుమోగుతాయి. కానీ నిజజీవితంలో ప్రజలు తమ హక్కుల కోసం ప్రశ్నిస్తున్నప్పుడు అదే హీరోల గొంతు వినిపించకపోతే, ప్రేక్షకులకు ఈ వైరుధ్యం అర్థం కాక మానదు. కోపం రాక మానదు. అయితే సినీ పరిశ్రమ మొత్తం మౌనంగా ఉందని చెప్పడం కూడా వాస్తవం కాదు. నసీరుద్దీన్ షా, షబానా ఆజ్మీ వంటి ప్రముఖులు నిరసనలకు మద్దతు తెలిపారు. షబానా ఆజ్మీ జంతర్ మంతర్ వద్ద నెహా బోరాకు సంఘీభావం ప్రకటించడంతోపాటు, ముంబైలో జరిగిన నిరసన కార్యక్రమంలోనూ పాల్గొన్నారు.

# ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌లు నిషేధం

**దుబాయ్:**

యుఎఇ జాతీయ విమానయాన సంస్థ ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌ల వాడకాన్ని నిషేధించింది. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుండి అమల్లోకి వచ్చింది. కొత్త నిబంధన ప్రకారం, ప్రయాణీకులు తమ క్యాబిన్ బ్యాగేజీలో 100 వాట్-అవర్స్ కంటే తక్కువ సామర్థ్యం గల పవర్ బ్యాంక్‌ను తీసుకెళ్లవచ్చు. కానీ పవర్ బ్యాంక్‌ను విమానం అంతటా ఉపయోగించకూడదు. స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఛార్జ్ చేయడానికి లేదా విమానం సీటులోని విద్యుత్ సరఫరాను ఉపయోగించి పవర్ బ్యాంక్‌లను రీఛార్జ్ చేయడానికి పవర్ బ్యాంక్‌లను ఉపయోగించలేరు. ప్రమాదాలను తగ్గించడానికి, భద్రతను దృష్టిలో ఉంచుకోవడానికి ఈ చర్య తీసుకున్నట్లు ఎమిరేట్స్ అధికారులు తెలిపారు. అన్ని ఎమిరేట్స్ విమానాల్లో సీటులో ఛార్జింగ్ సౌకర్యాలు ఉన్నాయి. అయితే, ప్రయా




ణీకులు తమ ప్రయాణాన్ని ప్రారంభించే ముందు %-% ముఖ్యంగా సుదూర విమానాల్లో %-% తమ పరికరాలను పూర్తిగా ఛార్జ్ చేయాలని ఎమిరేట్స్ తెలిపింది. ప్రయాణీకుల చేతుల్లో ఉన్న అన్ని పవర్ బ్యాంక్‌లు సామర్థ్యం, రేటింగ్ సమాచారాన్ని కలిగి ఉండాలి. పవర్ బ్యాంక్‌లను విమానం యొక్క ఓవర్‌హెడ్ స్టోవేజ్ బిన్‌లో ఉంచకూడదని ఎమిరేట్స్ ఆంక్షలు జారీ చేసింది. వాటిని సీటు జేబులో లేదా వాటి ముందు సీటు కింద ఉన్న బ్యాగ్‌లో ఉంచాలి. చెక్డ్ లగేజీలో పవర్ బ్యాంకులు అనుమతించబడవు. పవర్ బ్యాంకులలో ఉపయోగించే లిథియం బ్యాటరీల వల్ల కలిగే ప్రమాదాలను నివారించడానికి ఈ చర్య తీసుకోబడిందని వారు పేర్కొన్నారు.

## యుద్ధ విమానాల తయారీ పోటీలో అదానీ, టాటా..

న్యూఢిల్లీ : ఐదో తరానికి చెందిన యుద్ధ విమానాలను తయారు చేసేందుకు ఏడు భారతీయ కంపెనీలు రక్షణ మంత్రిత్వ శాఖకు బిడ్లు సమర్పించాయి. అమెరికా, రష్యా, చైనా దేశాలు ఈ తరహా యుద్ధ విమానాలను దేశీయంగానే తయారు చేసుకుంటున్నాయి. వాటి సరసన చేరాలని నిర్ణయించుకున్న రక్షణ శాఖ దేశీయ కంపెనీల నుంచి బిడ్లను ఆహ్వానించింది. అత్యాధునిక మధ్య శ్రేణి యుద్ధ విమానాల (ఎఎంసిఎ) తయారీకి ప్రముఖ సంస్థలైన ఎల్ అండ్ టి, హాల్, అదానీ డిఫెన్స్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్, కల్యాణ్ స్ట్రాటజిక్ సిస్టమ్స్ ముందుకు వచ్చాయి. 2030వ దశకం మధ్య నాటికి ఈ విమానాలు రక్షణ శాఖకు అందుతాయి.

# తొలి ట్రిలియనీర్ దిశగా కుబేర ఎలాన్‌మస్క్ రికార్డు ..!

**ఇంటర్నెట్ :**

ఎలాన్‌మస్క్ రికార్డు సృష్టించారు. ఫోర్బ్స్ ప్రకారం %% ఎలాన్ మస్క్ చరిత్రలో తొలి వ్యక్తిగా 500 బిలియన్ డాలర్లకుపైగా సంపత్తి కలిగిన వ్యక్తిగా నిలిచారు. ఇది ప్రధానంగా టెస్లా షేర్ల విలువ పెరగడం, ఆయన ఇతర కంపెనీలు.. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, రాకెట్ కంపెనీ స్పేస్‌ఎక్స్.. విలువ పెరగడం వల్ల సాధ్యమైంది. బుధవారం మధ్యాహ్నం ఫోర్బ్స్ బిలియనేర్స్ జాబితాలో మస్క్ సంపత్తి 500.1 బిలియన్ డాలర్లుగా నమోదైంది. టెస్లా షేర్లు బుధవారం సుమారు 4 శాతం పెరిగి, మస్క్ సంపత్తిలో మరో 7 బిలియన్ డాలర్లు చేరువయ్యాయి. ఈ ఏడాదిలో టెస్లా షేర్లు 14 శాతం పైగా పెరిగాయి. సెప్టెంబర్ 15 నాటికి మస్క్ టెస్లాలో 12.4 శాతం వాటా కలిగి ఉన్నారు.

## టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక

వాహన అమ్మకాలు తగ్గడం, లాభాల ఒత్తిళ్లు వంటి సమస్యలతో టెస్లా షేర్లు "ప్రధాన ఏడు టెక్ కంపెనీలు" టెక్ స్టాక్‌లలో తక్కువ పెరుగుదల చూపాయి. ఇటీవల మస్క్ సుమారు 1 బిలియన్ డాలర్లు విలువైన టెస్లా షేర్లు కొని, కంపెనీ భవిష్యత్తుపై విశ్వాసం చూపించారు. గత నెలలో టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక ప్రతిపాదించింది, అలాగే ఆయనకు ఎక్కువ వాటా ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంది. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, స్పేస్‌ఎక్స్ కంపెనీల విలువ కూడా ఈ ఏడాదిలో పెరిగాయి. జూలైలో ఎక్స్ ఎఐ విలువ సుమారు 75 బిలియన్ డాలర్లుగా ఉంది. సిఎన్‌బిసి ప్రకారం %% ఎక్స్ ఎఐ 200 బిలియన్ విలువను సాధించడానికి ప్రయత్నిస్తోంది. కానీ మస్క్ ఆ సమయంలో ఇలాంటి ప్లాన్ లేదని చెప్పారు.రానున్న రోజుల్లో మార్కెట్ విలువను భారీగా పెంచేందుకు టెస్లా ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. రానున్న రోజుల్లో రోబోట్యాక్సీ, ఎఐ మార్కెట్ విస్తరణ వంటి లక్ష్యాలను పెట్టింది. ఈ పనితీరు లక్ష్యాలను ఎలాన్‌మస్క్ సాధిస్తే ప్రతిపాదిత ప్రోత్సాహక ప్యాకేజీ కింద ఆయనకు భారీగా షేర్లు సమకూరనున్నాయి. దాదాపు 900 బిలియన్ డాలర్లు సమకూరనున్నట్లు అంచనా. దాంతో ఆయన సంపద విలువ ట్రిలియన్ డాలర్లు దాటిపోవచ్చని అంచనా. అయితే ప్రస్తుతం ఆయన కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్నారు. చైనాలోని బీవైడీ తదితర కంపెనీల నుంచి పోటీ కూడా పెరిగింది. జర్మనీలో కూడా అమ్మకాలు పడిపోయాయి. ఈయూ దేశాల్లోను ఇదే పరిస్థితి. భారీ విస్తరణ అంచనాలను వెల్లడించింది.

## రెండవ అతి సంపన్నుడిగా లారీ ఎల్లిసన్

స్పేస్‌ఎక్స్ సుమారు 400 బిలియన్ డాలర్ల విలువతో ఇన్సైడర్ షేర్లు విక్రయించి నిధులు సమీకరించడానికి ప్రయత్నిస్తోందని జూలైలో బ్లూమ్బెర్గ్ తెలిపింది. ఈ కంపెనీల విలువ పెరగడం వల్ల మస్క్ సంపత్తి ఇప్పటివరకు రానంత ఎక్కువ స్థాయికి చేరింది. ఒరాకిల్ స్థాపకుడు లారీ ఎల్లిసన్ రెండవ అతి సంపన్నుడిగా, సుమారు 350.7 బిలియన్ డాలర్లు సంపత్తి కలిగి ఉన్నారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# గూగుల్‌లో 100 మంది ఉద్యోగులపై వేటు

**గూగుల్ :**

టెక్ దిగ్గజం గూగుల్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసింది. క్లౌడ్ విభాగంలో డిజైన్ సంబంధిత రంగాల్లో పనిచేసే 100 మందిని ఈ వారం తొలగించినట్లు సీఎన్‌బీసీ వెల్లడించింది. వీరిలో క్వాంటిటేటివ్ యూజర్ ఎక్స్‌పీరియన్స్ రీసెర్చి బృందం, ప్లాట్‌ఫామ్ అండ్ సర్వీస్ ఎక్స్‌పీరియన్స్ టీం లో సభ్యులు అధికంగా ఉన్నారు.వీరు వినియోగదారుల తీరును డేటా, సర్వేలు, రీసెర్చి ఆధారంగా విశ్లేషించే రోల్స్‌లో పనిచేస్తున్నారు. వీరు ఇచ్చే సమాచారం ఆధారంగా గూగుల్ ప్రొడక్ట్‌లను డిజైన్ చేస్తుంది. దీంతోపాటు కొన్నిరకాల క్లౌడ్ డిజైన్ టీమ్‌లను సగానికి కుదించినట్లు తెలుస్తోంది. తాజాగా ఉద్యోగాలు కోల్పోయినవారిలో అత్యధికంగా అమెరికన్లే ఉన్నారు. ఇక మిగిలినవారిని ప్రత్యామ్నాయ పోస్టుల్లో నియమించింది. కృత్రిమ మేధలో కీలకంగా మారేందుకు గూగుల్ చేపట్టిన పున: వ్యవస్థీకరణలో భాగంగానే ఈ లేఆఫ్‌లు విధించారు. గత నెల జెమినీ, ఏఐ ఓవర్ వ్యూ విభాగాల్లో పనిచేస్తున్న 200 మందికి పైగా కాంట్రాక్ సిబ్బందిని గూగుల్ తొలగించింది. ఈ చర్యలతో ఆ సంస్థలోని చాలామంది సిబ్బందిలో ఉద్యోగ భద్రత, తక్కువ వేతనాలు వంటివాటిపై ఆందోళన చెందుతున్నారని వైర్డ్ సంస్థ కథనంలో పేర్కొంది. అయితే ఉద్యోగులు పని వాతావరణంపై మేనేజ్‌మెంట్‌ను ప్రశ్నించినందుకే ఈ చర్యలు తీసుకొన్నట్లు ప్రచారం కూడా జరిగింది. ఇక ఈ ఏడాది ప్రారంభంలో క్లౌడ్ విభాగంలో సిబ్బందిని గణనీయంగా తగ్గించింది. తమ వ్యాపారానికి కీలక విభాగాలకు దృష్టిసారించాల్సిన అవసరం ఉందని నాడు గూగుల్ పేర్కొంది. గ్లోబల్ బిజినెస్, ప్లాట్‌ఫామ్స్ అండ్ డివైజెస్ డివిజన్‌లో కూడా తన సిబ్బందిని తగ్గించుకుంది. ఇక 2025 ప్రారంభంలో మానవ వనరుల విభాగం, హార్డ్‌వేర్, సెర్చ్, యాడ్స్, మార్కెటింగ్, ఫైనాన్స్, కామర్స్ విభాగాల ఉద్యోగులకు వాలంటరీ ఎగ్జిట్ ప్యాకేజీని ప్రకటించింది.

## మిడిల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి

గూగుల్ మేనేజ్‌మెంట్‌లోని వరుస క్రమాన్ని బాగా తగ్గిస్తోంది. మూడోవంతు మధ్యస్థాయి మేనేజర్లను తొలగించింది. చిన్న టీంలను పర్యవేక్షించేవారు ఈ జాబితాలో ఉన్నారు. నిర్ణయాలు వేగంగా తీసుకోవడం, కార్యకలాపాలను ఓ దారిలోకి తీసుకురావడానికి ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. 2024 డిసెంబర్ నాటికి లేఆఫ్‌ల తర్వాత 1,83,323 మంది ఉద్యోగులు ఈ సంస్థలో పనిచేస్తున్నారు.

# న్యూఢిల్లీలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై కీలక సమీక్ష సమావేశం!



తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి నివాసంలో మంగళవారం నిర్వహించిన నల్గొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు, రాష్ట్ర మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారు, అడ్లూరి లక్ష్మణ్ గారు, ఎంపీ చామల కిరణ్ గారు,ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, మందుల సామేల్ బీర్ల ఐలయ్య బత్తుల లక్ష్మారెడ్డి బాలు నాయక్ డీసీసీ అధ్యక్షులు కైలాష్ నేత పాల్గొని
ఎమ్మెల్సీ ఎన్నికల కార్యచరణ పై చర్చించారు

# డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలి

-నిరుపేదలకు ఉచిత వైద్యం అందిస్తున్న డాక్టర్ రామకృష్ణ!

-సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న ఉద్యమనేత!

-అణగారిన వర్గాల గొంతుకకు అవకాశం కల్పించాలి!

-బహుజన రాజ్యాధికార సంస్థ అధ్యక్షురాలు పోత సునిత!

**13/10/2026: హైదరాబాద్**



తెలంగాణలో పేదల డాక్టర్ గా, అణగారిన వర్గాల గొంతుకగా,దళిత బహుజనుల హక్కుల కోసం 20 ఏళ్లుగా సేవలందిస్తున్న డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు నవంబర్ లో ఖాళీ కానున్న గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని బహుజన రాజ్యాధికార సంస్థ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు పోత సునిత డిమాండ్ చేశారు.
మంగళవారం హైదరాబాద్ లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ డాక్టర్ రామకృష్ణ ఒక వైద్యుడిగా
తన రామకృష్ణ హాస్పిటల్ ద్వారా వేలాది మంది నిరుపేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నారని,రామకృష్ణ ట్రస్ట్,కేమాక్స్ సహకార సంస్థ ద్వారా పేదలకు ఆర్థిక చేయూతనిస్తున్నారని తెలిపారు.
మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా, సీనియర్ కాంగ్రెస్ నేతగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో కూడా డాక్టర్ రామకృష్ణ కీలక పాత్ర పోషించారని ఆమె గుర్తు చేశారు.ఉమ్మడి వరంగల్, ఖమ్మం, కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, నల్గొండ జిల్లాల్లో దళితుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారని వివరించారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 171(3) ప్రకారం విజ్ఞానం, సహకార ఉద్యమం,సామాజిక సేవ వంటి రంగాల్లో విశేష సేవ చేసిన వారికి గవర్నర్ కోటా ఎమ్మెల్సీఇవ్వాలని,ఈ అర్హతలన్ని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు ఉన్నాయని స్పష్టం చేశారు. కావున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,గవర్నర్, మంత్రులు చొరవ తీసుకుని, మాదిగ సామాజిక వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించి,అణగారిన వర్గాల గొంతును శాసన మండలిలో వినిపించే అవకాశం కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు... పాల్గొన్నారు.

# తుంగతుర్తి శాసనసభ్యులు గౌ శ్రీ మందుల సామేలు




గారి తేది: 14.10.2026 బుధ వారం నాటి పర్యటన కార్యక్రమాల వివరాలు.
1. ఉదయం 11.30 గంటలకు అడ్డగూడూరు మండల కేంద్రంలో ప్రభుత్వ ×ు× మరియు అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ (ూుజ) భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు.
2. మధ్యాహ్నం 12.00 గంటలకు అడ్డగూడూరు మండల కేంద్రంలోని వీుఖా కార్యాలయం ,అడ్డగూడూరు యందు పూరి గుడిసెలలో నివాసం ఉంటున్న లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరి పత్రముల పంపిణీ కార్యక్రమములో పాల్గొంటారు.
3. మధ్యాహ్నం 2.00 గంటలకు తుంగతుర్తి మండల కేంద్రంలోని మీూా క్యాంపు కార్యాలయం, తుంగతుర్తి యందు మీూజ ఎన్నికల ఓటర్ల నమోదు కార్యక్రమం పురస్కరించుకొని(09) మంది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మరియు యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులతో కలిసి జరిగే సమావేశంలో పాల్గొంటారు. ఇట్టి పర్యటన కార్యక్రమాలకు సంబందిత అధికారులు, గ్రామ సర్పంచులు మండల అధ్యక్షులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, నూతన సర్పంచులు యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు,ూవీజ, మాజీ ూాూజూ చైర్మన్ లు ,డైరెక్టర్లు, ×చీుఖజ, సేవాదళ్, చీూఖ×, ూాజ×ూా వీజుణ×ూా గ్రామశాఖ అధ్యక్షులు శాఖ గ్రంధాలయం చైర్మన్లు అనుబంధ సంఘాల నాయకులు, ప్రింట్ ఉ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు విధిగా పాల్గొనవలసిందిగా కోరడమైనది.

**ఢిల్లీ**



ఎన్నికల కమిషనర్ బ్రిజేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ గారి ఆధ్వర్యంలో నిన్న ఢిల్లీలో సుప్రీంకోర్టు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.
ఈ ర్యాలీలో తెలంగాణ నుండి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారి అధ్వర్యంలో మంత్రులు ఎమ్మెల్యే లు పాల్గొన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం గారు కూడా పాల్గొని నిరసన తెలిపారు.కాంగ్రెస్ జెండాలు, ప్లకార్డులు చేతబట్టి కేంద్ర ఎన్నికల కమిషన్ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎన్నికల కమిషనర్ తక్షణమే రాజీనామా చేయాలంటూ నినాదాలు చేశారు. రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వచ్చిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



# నల్గొండ పర్యాటక ప్రాంతాల్లో ఐదు నక్షత్రాల హోటళ్లు!

## వైజాగ్ కాలనీలో రూ.5 కోట్లతో విడిది కేంద్రం, జలక్రీడలకు ప్రతిపాదన

నల్లగొండ, సెప్టెంబర్ 13 ( అన్వేషనేత్రం): జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యమిస్తున్న నేపథ్యంలో కీలక ప్రాంతాల్లో పర్యాటక హోటళ్ల నిర్మాణానికి అధికారులు స్థలాలను గుర్తించారు. బుద్ధవనం, దేవరకొండ కోట, వైజాగ్ కాలనీ, ఛాయా సోమేశ్వర ఆలయం తదితర ఐదు ప్రాంతాల్లో స్థలాలను గుర్తించినట్లు స్థానిక సంస్థల ఇన్‌ఛార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి తెలిపారు. వీటికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికలను త్వరలో సమర్పిస్తామని వెల్లడించారు.
మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లు, పర్యాటక శాఖతో పాటు సంబంధిత శాఖల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను అదనపు కలెక్టర్ వివరించారు. దేవరకొండ కోట, వైజాగ్ కాలనీ, ఛాయా సోమేశ్వర ఆలయం తదితర ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు విస్తృత అవకాశాలున్నాయని తెలిపారు. వైజాగ్ కాలనీలో రూ.5 కోట్లతో విడిది కేంద్రం, జలక్రీడలు ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉందని, దీనిపై త్వరలోనే సమగ్ర ప్రాజెక్టు నివేదికను సమర్పిస్తామని పేర్కొన్నారు. దేవరకొండ కోట, ఛాయా సోమేశ్వర ఆలయం వద్ద భద్రత కోసం కాపలాదారులను నియమించాలని వాణీ ప్రసాద్



ఆదేశించగా, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు.

ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని వాణీ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 18న సద్దుల బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించాలని, ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన రోజువారీ వివరాలను రాష్ట్ర స్థాయికి పంపించాలని సూచించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉత్సవాలకు గుర్తింపు వచ్చేలా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు.

142 పర్యాటక ప్రాంతాల గుర్తింపు

రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తోందని వాణీ ప్రసాద్ తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పర్యాటక ప్రాంతాల్లో పెట్టుబడులను ప్రోత్సహించడం, పర్యాటక విడిది కేంద్రాలు, ఐదు నక్షత్రాల హోటళ్ల నిర్మాణం, దృశ్యానందాన్ని అందించే ప్రాంతాల అభివృద్ధి, సాహస క్రీడా పార్కులు, జలక్రీడలు, అటవీ ప్రాంతాల్లో ప్రకృతి పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 142 పర్యాటక ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. ప్రాచుర్యం తక్కువగా ఉన్నప్పటికీ పర్యాటక ఆకర్షణ కలిగిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వాటికి సంబంధించిన సమాచారం, చిత్రాలు, దృశ్యాలను పంపించాలని ఆదేశించారు.
ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రమేష్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి, ఇన్‌ఛార్జి పర్యాటక అధికారి అక్బర్ అలీ, సమాచార శాఖ సహాయ సంచాలకుడు యు.వెంకటేశ్వర్లు, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానేష్ కుమార్ బీజేపీ చేతిలో కీలుబొమ్మగా మారారు - తక్షణమే రాజీనామా చేయాలి.

మేడి పాపయ్య మాదిగ ఎమ్మార్పిస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు.

భారత ఎన్నికల వ్యవస్థ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తన రాజ్యాంగ బాధ్యతలను విస్మరించి పూర్తిగా బీజేపీ పార్టీ చేతిలో కీలుబొమ్మగా మారిపోయారని తీవ్రంగా ఖండిస్తున్నాము
నిష్పక్షపాతంగా ఉండాల్సిన జజుజ ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తూ దేశవ్యాప్తంగా జరుగుతున్న ఓటు చోరీకి సహకరిస్తున్న తీరు అత్యంత దారుణం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం.
వాస్తవాలు:
1. కీలుబొమ్మ పాలన: ఎన్నికల సంఘం నిర్ణయాలన్నీ నాగ్‌పూర్ ఢిల్లీ నుండి వచ్చిన స్క్రిప్ట్ ప్రకారమే జరుగుతున్నాయి. జజుజ స్వతంత్రంగా వ్యవహరించడం లేదు.
2. ప్రజల విశ్వాసానికి ద్రోహం:
కోట్లాది మంది ఓటర్లు ఎన్నికల వ్యవస్థపై పెట్టుకున్న నమ్మకాన్ని జ్ఞానేష్ కుమార్ తుంగలో తొక్కుతున్నారు.
3. ఓటు చోరీకి సహకారం: ఓటర్ల జాబితా నుండి లక్షలాది



ఓట్లను అక్రమంగా తొలగించడం నకిలీ ఓట్లను చేర్చడం వంటి ఓటు చోరీ వ్యవహారాలపై ఫిర్యాదు చేసినా జజుజ పట్టించుకోకపోవడం పరోక్షంగా దానికి సహకరించడమే అవుతుంది.
ఇలాంటి పక్షపాత జజుజ ఉంటే స్వేచ్ఛాయుత న్యాయమైన ఎన్నికలు జరగడం అసాధ్యం
కావున ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు బీజేపీకి తొత్తుగా మారిన జజుజ జ్ఞానేష్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము.
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ

# కనగల్ మండలంలో గొలుసుకట్టు చెరువులకు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలి -- రైతుల విజ్ఞప్తికి స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్గొండ జిల్లా, కనగల్ మండలం: మండలంలోని చిన్న మాదారం, చెట్ల చెన్నారం, బాబాసాహెబ్ గూడెం, ఎస్. లింగోటం గ్రామాల్లో గొలుసుకట్టు చెరువులను నింపి, ఆయా గ్రామాల్లో తాగునీరు, సాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని మంజూరు చేసి, అవసరమైన నిధులు విడుదల చేయాలని రైతులు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారిని కోరారు.రైతుల విజ్ఞప్తికి స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు, గొలుసుకట్టు చెరువులను నింపేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా ఈరోజు ఇరిగేషన్ శాఖ జజు గంగుల శ్రీనివాసులు రెడ్డి గారు,





నల్గొండకు చెందిన సంబంధిత అధికారులు ఆయా గ్రామాలను సందర్శించి, గ్రామ సర్పంచులు, రైతులతో కలిసి చెరువులను, వాటికి నీటిని అందించే మార్గాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఇరిగేషన్ శాఖ అధికారులు ఇ ఇ జాన్ ఎమ్ ఇ సంపత్ జితేందర్ రెడ్డి, ఏఇ గౌతమి గ్రామాల్లో పర్యటించి చెరువుల పరిస్థితి, నీటి లభ్యత, లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చెరువులను నింపేందుకు అవసరమైన ఏర్పాట్లపై వివరాలు సేకరించారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి సంబంధించి సమగ్ర అంచనాలు రూపొందించి, ప్రతిపాదనలు సిద్ధం చేసి, ప్రభుత్వానికి సమర్పించి పథకం మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచులు, రైతులు అధికారులను కోరారు.ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం మంజూరై గొలుసుకట్టు చెరువులు నిండితే ఆయా గ్రామాల్లో తాగునీరు, సాగునీటి సమస్యలు తగ్గడంతో పాటు భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయానికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో చెరువుల్లో నీరు నిల్వ ఉండటం గ్రామ ప్రజలకు, రైతులకు ఎంతో అవసరమని పేర్కొన్నారు.రైతుల సమస్యల పరిష్కారంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, ఢిల్లీ నుంచి కూడా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేసి, పథకం మంజూరుతో పాటు అవసరమైన నిధులు విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.తమ విజ్ఞప్తికి స్పందించి వెంటనే ఇరిగేషన్ అధికారులను గ్రామాలకు పంపించి చెరువుల పరిస్థితిని పరిశీలించేలా చర్యలు తీసుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారికి ఆయా గ్రామాల రైతులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవి రెడ్డి, వెంకట్‌రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ కన్వీనర్ గోలి జగాల్ రెడ్డి, ఆర్టీఏ సభ్యుడు రాజిరెడ్డి, గ్రామ సర్పంచులు రాజు, నరేష్ రెడ్డి, సురేష్, మల్లేష్, గోవర్ధన్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ అధికారులు జజు గంగుల శ్రీనివాసులు రెడ్డి, జుజు జాన్, వీజు సంపత్, జితేందర్ రెడ్డి, ూజు గౌతమి, నాయకులు నరేందర్ రెడ్డి, కోటయ్య రెడ్డి, రైతు సంఘాల నాయకులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.



**న్యూఢిల్లీ :**

ఏఐసీసీ పిలుపుమేరకు ఇండియా కూటమి నిర్వహించిన ర్యాలీలో పాల్గొనేందుకు ఢిల్లీకి విచ్చేసిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గార్లను ముఖ్యమంత్రి గారి నివాసంలో యువజన కాంగ్రెస్ శ్రేణులతో మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జక్కిడి శివ చరణ్ రెడ్డి గారు.

మాజీ ఎమ్మెల్సీ వరంగల్ జిల్లా టైగర్ పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి
శ్రీ కొండా మురళీ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి నల్లగొండ వరంగల్ ఖమ్మం జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీకాంగ్రెస్ పార్టీ అభ్యర్థి
శ్రీ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు



పిల్లలంటే మంత్రి గారికి ఎంతో ప్రాణం ఎంత మంది పిల్లలకు ఆపరేషన్ చేయించిన ప్రాణదాత ఇంతేకాదు అనేకమంది యువతి యువకులకు విద్యా దానం చేసిన విద్యాదాత ఇంక చెప్పుకుంటూ రాస్తే అనేకం ఈ కోమటిరెడ్డి కుటుంబమే పెదప్రజలకు ఒక వరం



# తెలంగాణ తొలి స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు -- గూడెప్పాడ్ సెంటర్‌లో కేక్ కట్ చేసిన ఉద్యమకారులు



**(ఆత్మకూరు - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 13, 2026)**

ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడ్ సెంటర్‌లో తెలంగాణ తొలి స్పీకర్, శాసనమండలి సభ్యులు సిరికొండ మధుసూదనా చారి జన్మదిన వేడుకలను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆత్మకూరు మండల కమిటీ అధ్యక్షులు ఎండీ బాబుమియా (చిరు) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి, అక్కడున్న వారికి స్వీట్లు, పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్సడ్ల సదానందం పాల్గొని మాట్లాడారు. శాసనమండలి సభ్యులు సిరికొండ మధుసూదనాచారి నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్నారని, భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆకాంక్షించారు. అలాగే తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించే విధంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కార్యదర్శి వంగేటి ప్రభాకర్, మండల అధ్యక్షులు ఎండీ బాబుమియా, ఉపాధ్యక్షులు అంకతి రవి, ప్రధాన కార్యదర్శి దుంక దువ్వ రాజన్న, ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు భాషబోయిన సాగర్, నీరుకుల్లా గ్రామ అధ్యక్షులు పసుల లక్ష్మీనారాయణతో పాటు తదితర తెలంగాణ ఉద్యమకారులు అందరూ పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పనుల అడ్డుకట్ట: పోచారం వద్ద పోలీసుల భారీ మోహరింపు -- అధికారులను నిలదీసిన రైతులు



**(పరకాల - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 13, 2026)**

హనుమకొండ జిల్లా పరకాల మండలం పోచారం గ్రామం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. అక్కడ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణ పనులను ప్రారంభించేందుకు వచ్చిన జాతీయ రహదారి అధికారులను, కాంట్రాక్టర్లను స్థానిక రైతులు అడ్డుకున్నారు. తమ అనుమతి లేకుండా, పరిహారం సరిగ్గా చెల్లించకుండా భూములను బలవంతంగా లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పనులు ప్రారంభించే సమయంలో రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి పనులను నిలిపివేశారు. తమకు న్యాయబద్ధంగా రావాల్సిన నష్టపరిహారం చెల్లించకుండా, భూసేకరణ పేరుతో తమ పొలాల్లోకి యంత్రాలను ఎలా తీసుకొస్తారని అధికారులను నిలదీశారు. రైతుల ఆవేదన: తమకు జీవనాధారమైన వ్యవసాయ భూములను బలవంతంగా తీసుకోవడం వల్ల తాము రోడ్డున పడాల్సి వస్తుందని బాధితులు కన్నీటిపర్యంతమయ్యారు. పోలీసుల భారీ మోహరింపు: రైతుల నిరసనతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యగా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని భారీగా మోహరించారు. చర్చలు జరుపుతున్న అధికారులు: పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు రైతులతో చర్చలు జరిపే ప్రయత్నం చేస్తున్నారు. న్యాయమైన పరిహారం మరియు సమస్య పరిష్కారం అయ్యే వరకు పనులను ప్రారంభించనివ్వబోమని రైతులు స్పష్టం చేశారు.

# ఆత్మకూరు పాత బస్టాండ్‌లో ప్రతి ఆర్టీసీ బస్సు ఆగేలా చర్యలు తీసుకోవాలి -- టిడిపి పరకాల నియోజకవర్గ బాధ్యులు కందుకూరి నరేష్

**(హనుమకొండ / ఆత్మకూరు - అన్వేషనేత్రం దినపత్రిక)**

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద హనుమకొండ డిపో--1, వరంగల్ డిపో--2కు చెందిన ఆర్టీసీ బస్సులన్నీ ఆగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ తెలుగుదేశం పార్టీ పరకాల నియోజకవర్గ బాధ్యులు కందుకూరి నరేష్ ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎంను కలిసి వినతిపత్రం సమర్పించారు.

ఆత్మకూరు పాత బస్టాండ్ మీదుగా ప్రయాణించే హనుమకొండ డిపో--1, వరంగల్ డిపో--2 బస్సులు ప్రతి ఒక్కటీ బస్టాండ్ వద్ద ఆగకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారని తెలిపారు.

ఈ సమస్యపై గతంలో పలుమార్లు డిపో--1, డిపో--2 అధికారులకు తెలియజేసినప్పటికీ ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోకపోవడంతో డిప్యూటీ ఆర్ఎంను కలిసి తెలుగుదేశం పార్టీ తరపున వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు.

ప్రజాప్రతినిధుల స్పందన - అధికారుల హామీ: వినతిపత్రంపై డిప్యూటీ ఆర్ఎం సానుకూలంగా స్పందించి, ఆత్మకూరు పాత బస్టాండ్ వద్ద ప్రతి ఆర్టీసీ బస్సు ఆగేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కందుకూరి నరేష్ వెల్లడించారు. ప్రయాణికుల సౌకర్యార్థం అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఆత్మకూరు మండల అధ్యక్షులు మరిగిద్దె రాజేశ్వర్ రావు, మండల నాయకులు నల్ల రవి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసేవే లక్ష్యంగా గురిజాల శ్రీరామ్ రెడ్డి ప్రస్థానం -- 'డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీసెస్' గౌరవ డాక్టరేట్ ప్రదానం

**(దామెర - అన్వేషనేత్రం దినపత్రిక)**

ఎంపీటీసీగా, సర్పంచ్‌గా గ్రామాభివృద్ధికి కృషి చేస్తూ, బీజేపీ నాయకుడిగా పార్టీకి సేవలు అందిస్తున్నారు గురిజాల శ్రీరామ్ రెడ్డి. శ్రీరామ్ ఫౌండేషన్ ద్వారా సామాజిక, విద్యా, వైద్య సేవలు అందిస్తూ ప్రజాసేవే లక్ష్యంగా చేసుకుని గ్రామస్థాయి ప్రజాప్రతినిధిగా, రాజకీయ నాయకుడిగా, సామాజిక సేవకుడిగా ఆయన ప్రజా జీవితంలో ముందంజలో నిలిచారు. హనుమకొండ జిల్లా, దామెర మండలం, దామెర గ్రామానికి చెందిన ఆయన 2013 నుండి 2018 వరకు ఎంపీటీసీగా, 2018 నుండి 2023 వరకు గ్రామ సర్పంచ్‌గా సేవలందించారు. ఈ పదవీకాలాల్లో గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పనిచేశారు.

ప్రజాప్రతినిధిగా గ్రామాభివృద్ధికి కృషి: ఎంపీటీసీగా ఐదేళ్లు, సర్పంచ్‌గా ఐదేళ్లు మొత్తం



పదేళ్లపాటు ప్రజాప్రతినిధిగా పనిచేసిన గురిజాల శ్రీరామ్ రెడ్డి గ్రామ ప్రజల అవసరాలు, స్థానిక అభివృద్ధి అంశాలపై దృష్టి సారిస్తూ తన బాధ్యతలను నిర్వహించారు. దామెర గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపించడంలో కృషి చేశారు.

భారతీయ జనతా పార్టీలో వివిధ బాధ్యతలు: భారతీయ జనతా పార్టీలో కూడా గురిజాల శ్రీరామ్ రెడ్డి వివిధ బాధ్యతలు నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శిగా, జిల్లా ఉపాధ్యక్షుడిగా పార్టీకి సేవలందించారు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ, సంస్థాగత బాధ్యతలను నిర్వహిస్తూ రాజకీయ రంగంలో తన పాత్రను కొనసాగించారు.

శ్రీరామ్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవలు: శ్రీరామ్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా వరంగల్ ప్రాంతంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులకు విద్యా సహాయం, పేదలకు సామాజిక సహాయం, ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, అన్నదానం, ఆహార పంపిణీ, వస్త్రాల పంపిణీ వంటి కార్యక్రమాలు ఈ సేవల్లో భాగంగా ఉన్నాయి. అలాగే పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులకు సహాయం అందించడం వంటి కార్యక్రమాల ద్వారా సమాజ సంక్షేమానికి తోడ్పడే ప్రయత్నాలు జరిగాయి.

విద్యార్థి దశ నుంచే సేవాభావం: గురిజాల శ్రీరామ్ రెడ్డి గారు విద్యార్థి దశలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) లో వాలంటీర్‌గా పనిచేశారు. 1994-1997 మధ్య ఎన్ఎస్ఎస్ సేవలకు సంబంధించిన మెరిట్ సర్టిఫికెట్‌ను ఉస్మానియా విశ్వవిద్యాలయం పేరుతో పొందారు. 1996-97 సంవత్సరానికి సర్దార్ పటేల్ కళాశాల నుండి ఉత్తమ ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌గా గుర్తింపు పొందారు. 1997లో జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నందుకు ప్రశంసా పత్రాన్ని కూడా అందుకున్నారు.

సామాజిక సేవకు గౌరవ గుర్తింపుగా గురిజాల శ్రీరామ్ రెడ్డికి 'డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీసెస్' పేరిట గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ప్రజాప్రతినిధిగా గ్రామాభివృద్ధికి కృషి చేయడం, రాజకీయ రంగంలో పార్టీ బాధ్యతలు నిర్వహించడం, ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం వంటి విభిన్న రంగాల్లో ఆయన ప్రయాణం కొనసాగింది. ప్రజాసేవ, గ్రామాభివృద్ధి, సామాజిక సంక్షేమం పట్ల బాధ్యతతో పనిచేయడం సమాజ అభివృద్ధికి దోహదపడుతుందనే సందేశాన్ని గురిజాల శ్రీరామ్ రెడ్డి సేవా ప్రస్థానం తెలియజేస్తోంది.

# వరి పొలాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు.

**నకిరేకల్ నియోజకవర్గం**

కేతేపల్లి మండలంలోని మూసీ పరివాహక ప్రాంత గ్రామాల్లో నీరు అందక ఎండిపోతున్న వరి పొలాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మూసీ ప్రాజెక్టు డ్యామ్ వద్ద రైతులకు నీటి విడుదలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారి సహకారంతో రైతులకు ఈ విడత పంటను కాపాడు కుంటూ రెండో పంటకు సైతం సాగునీరు అందించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. భీమారం తదితర గ్రామాల రైతుల విజ్ఞప్తుల మేరకు సాగునీటిని విడుదల చేస్తున్నామని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే నీటి విడుదలకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

చిరుమర్తి లింగయ్య వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతల విమర్శలు

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మూసీ ప్రాజెక్టు నీటి విడుదల, పూడికతీత పనులపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. ఎన్నో ఏళ్లుగా రైతులు ఎదురుచూస్తున్న మూసీ ప్రాజెక్టు పూడికతీత పనులకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వడాన్ని ఆయన జీర్ణించుకోలేకపోతున్నారని ఆరోపించారు. రైతులు చిరుమర్తి లింగయ్య



వ్యాఖ్యలను పట్టించుకోవద్దని, సాగునీటి విడుదలను వ్యతిరేకించడం రైతుల ప్రయోజనాలకు విరుద్ధమని బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజార్ల శంభయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి పేర్కొన్నారు. రైతులకు నీరు అందించాలనే లక్ష్యంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక రైతులు పాల్గొన్నారు.



# జీవన శైలిలో మార్పులకు ఆరోగ్యమే శ్రీరామరక్ష: అక్టోబర్ 14న '+చీ= గానుగ నూనెలు' ప్రారంభం

**( దుర్గంపేట - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 13, 2026)**




ప్రస్తుత ఆధునిక కాలంలో మారుతున్న జీవనశైలి, కల్తీ ఆహార పదార్థాల కారణంగా ప్రజలు రకరకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించే ఉద్దేశంతో '+చీ= గానుగ నూనెలు' నూతన వ్యాపార కేంద్రం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. అక్టోబర్ 14, 2026 బుధవారం రోజున ఈ సంస్థ ఘనంగా ప్రారంభం కానుంది.

సాంప్రదాయ పద్ధతిలో స్వచ్ఛమైన నూనెలు: మార్కెట్లో లభించే రసాయనాలతో కూడిన నూనెలకు భిన్నంగా, పూర్తిగా సాంప్రదాయ గానుగ పద్ధతి ద్వారా అత్యంత నాణ్యమైన విత్తనాలతో ఈ నూనెలను తయారు చేయనున్నారు. స్వచ్ఛతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ తయారు చేస్తున్న ఈ నూనెలను వాడటం ద్వారా వంటలకు అమ్మాచేతి వంటల రుచి వస్తుందని నిర్వాహకులు తెలిపారు.

ఆరోగ్య ప్రయోజనాలు: గానుగ నూనెలను వాడటం వల్ల గుండెకు ఎంతో మంచిదని, జీర్ణశక్తి మెరుగవుతుందని పేర్కొన్నారు. శరీరంలో రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు, సహజమైన విటమిన్లు లభిస్తాయని, శరీరానికి శక్తి, బలం చేకూరుతుందని తెలిపారు. అంతేకాకుండా, జుట్టు పెరుగుదలకు కూడా ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని వివరించారు.

ప్రారంభోత్సవ వివరాలు మరియు చిరునామా: అక్టోబర్ 14, 2026 బుధవారం రోజున ప్రారంభం కానున్న ఈ కేంద్రం దుర్దంపేట, సమ్మక్క ఆర్ట్స్, సీతారాంపురం రోడ్ ప్రాంతంలో అందుబాటులో ఉండనుంది. ఈ నూనెలకు సంబంధించి మరింత సమాచారం కోసం లేదా ఆర్డర్ల కొరకు 6281576082, 9000645689 నంబర్లను సంప్రదించవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమనే నినాదంతో వస్తున్న ఈ స్వచ్ఛమైన గానుగ నూనెలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు.

# ఈరోజు కాచిగూడ హాస్టల్ ని సందర్శించిన బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కిరణ్ గారు మరియు రాష్ట్ర కమిటీ బృందం...





కరోనా కాలంలో మూసివేసిన కాచిగూడ ఎస్సీ హాస్టల్ ని ఇంతవరకు పట్టించుకోకపోవడం షెడ్యూల్ కులాల విద్యార్థుల భవిష్యత్తు ను నిర్లక్ష్యం చేయడమేటిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లో ఉన్నప్పుడు మూసివేసి రిపేర్లు చేస్తామని బడ్జెట్ కేటాయిస్తున్నామని త్వరలోనే హాస్టల్ ని ఓపెన్ చేస్తామని రకరకాల మాటల గారడీలతో హాస్టల్ ని ఓపెన్ చేయకుండా శాశ్వతంగా మూసివేశారు. మూడేళ్లుగా అధికారంలో ఉన్న
కాంగ్రెస్ ప్రభుత్వం మూడు బడ్జెట్లలో సంక్షేమ హాస్టళ్లకు మొండి చేయి చూపించి,
మేము కాచిగూడ హాస్టల్ ని నూతన భవనంతో పునర్నిర్మానం చేస్తామని, ఫిబ్రవరి, 2026 లో కాచిగూడ హాస్టల్ సందర్శన చేసిన సాంఘిక సంక్షేమ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ గారు హాస్టల్ ఓపెన్ చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది అని మాట్లాడి
అటే పోయిండు.మళ్లీ జూన్,2026,09వ తారీఖున రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరు లక్ష్మణ్ గారు మరొకసారి కాచిగూడ హాస్టల్ సందర్శనకు వచ్చి హాస్టల్ మొత్తం పైకి కిందికి మొత్తం తిరిగి చూసి 30 కోట్లతో నూతన భవనాన్ని నిర్మిస్తామని, ఒక పెద్ద మోడల్ హాస్టల్ గా తీర్చిదిద్దుతామని ఊకదంపుడు ఉపన్యాసాలు, ఫోటోలకు ఫోజులు ఇచ్చి నాలుగు నెలలు కావస్తున్న ఇంతవరకు ఇలాంటి ప్లానింగ్ లేదు. 30 కోట్లు కాదు,మూడు రూపాయలు కూడా ఇంతవరకు కాచిగూడ ఎస్సీ హాస్టల్ కు ఇవ్వలేదు.. ఎట్లా శిథిలావస్థలో ఉన్న హాస్టల్ భవనం అట్లానే ఉంది.
ఇది కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం...ప్రభుత్వాలు మారిన ఎస్సీ హాస్టల్ల పరిస్థితులు మాత్రం మారడం లేదు. దీజీూ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర బృందం సందర్శించి హాస్టల్ పునర్నిర్మాణం చేయాలని డిమాండ్ చేసింది. లేనియెడల రాష్ట్ర ప్రభుత్వం పై ఉద్యమాలు తప్పవనీ హెచ్చరిక.



**నకిరేకల్ / చిట్యాల**



చిట్యాల మండల కేంద్రంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక కుంకుమార్చన పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారి సతీమణి ప్రజా గాయిని వేముల పుష్పక్కగారు పాల్గొని అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని. ఆలయ అర్చకుల వేద మంత్రోచ్ఛరణల నడుమ మహిళా భక్తులతో కలిసి కుంకుమార్చన చేశారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మహిళా భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులైన పట్టభద్రులంతా ఓటు నమోదు చేసుకోవాలి

**బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాకీ నరసింహ పిలుపు**





నల్లగొండ నకిరేకల్, సెప్టెంబర్ 13 (అన్వేషనేత్రం): గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాకీ నరసింహ పిలుపునిచ్చారు. నకిరేకల్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, అర్హత కలిగిన పట్టభద్రులు ఓటరు నమోదుపై నిర్లక్ష్యం చేయకుండా ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నకిరేకంటి మొగులయ్య, రాష్ట్ర మండలి సభ్యుడు వనం అంజయ్య, సీనియర్ నాయకులు పాల్వాయి భాస్కర్‌రావు, మాస శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు మెడబోయిన శ్రీనివాస్, పీక వెంకన్న, మధుకర్‌రెడ్డి, కూరెల్లి శ్రీను, ఒడ్డవోని రామలింగం, పాలకూరి రమేష్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చినేని జాని, చింతపల్లి వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు పొలిమేర నర్సింహ, రావుల శ్రీను, నల్లగొండ లింగయ్య, ఉపేందర్, తిరుమలేశ్, భాస్కర్, నరసింహ, శివ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్




**తూప్రాన్ అక్టోబర్ 11 (అన్వేషనేత్రం):-**

మెదక్ జిల్లా తూప్రాన్ మండల కేంద్రంలో నిర్వహించిన 45వ తెలంగాణ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ గత మూడు రోజులుగా అక్టోబర్ 10,11,12 తేదీలో బాలుర విభాగం లో మన యాదాద్రి భువనగిరి జిల్లా షూటింగ్ జట్టు మొదటి మ్యాచ్ నిర్మల్ జిల్లా జట్టు తో,రెండోవ మ్యాచ్ వికారాబాద్ జిల్లా జట్టు తో,మూడోవ మ్యాచ్ హనుమకొండ జిల్లా జట్టు తో జెలిచి పూల్ విన్నర్ అయి క్వాటర్ ఫైనల్ కి చేరి క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లో వరంగల్ జిల్లా జట్టు తో జెలిచి,సెమీఫైనల్ వికారాబాద్ జిల్లా జట్టు తో దాంట్లో ఘన విజయం సాధించి ఫైనల్ కి చేరి సంగారెడ్డి తో జెలిచి ప్రథమ స్థానంలో నిలిచిందని యాదాద్రి భువనగిరి జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ ఎం.మానస ,అలాగే తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మొతుకురి యాదయ్య తెలిపారు.....

# మున్సిపల్ కార్యాలయం నందు ఘనంగా బతుకమ్మ వేడుకలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ :13 (అన్వేషనేత్రం):**

సూర్యాపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు మెప్మా ఆద్వర్యంలో మంగళవారం సాయంత్రం బతుకమ్మ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాది,కమిషనర్ హన్మంత రెడ్డి పాల్గొని మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. తెలంగాణలో




ఆడపడుచులు పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ పాటలు పాడి చెరువులో గాని కాలువలో గాని నిమజ్జనం చేయడం మనకు తరతరాలుగా ఒక సంప్రదాయంగా వస్తుందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా మహిళా కౌన్సిలర్లు మెప్మా ఆర్ పిలు, మహిళ సిబ్బందితో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ బతుకమ్మ పాటలకు ఆడి పాడి సందడి చేశారు. కార్యక్రమంలో ఆర్వొ జ్ఞానేశ్వరి, మెప్మా టిఎంసి వసంత్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ మాదవి, గౌసుద్దిన్, జూనియర్ అసిస్టెంట్ లు ఎస్ ఎస్ ఆర్ ప్రసాద్, యాదగిరి, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణాదేవి అలంకారంలో దుర్గమ్మ దర్శనం

**రాకిల్స్ కాలనీలో అన్నదాన కార్యక్రమం.. పాల్గొన్న పోలీసు అధికారులు, రాజకీయ ప్రముఖులు**





**నల్లగొండ టౌన్ రాకిల్స్ కాలనీ, అక్టోబరు 13 ( అన్వేషనేత్రం):**

శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా రాకిల్స్ కాలనీ 17వ రోడ్డులో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఎస్పీ శివరామిరెడ్డి, సీఐ ఆదిరెడ్డి, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పుష్కలంగా పంటలు పండించాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, అమ్మవారు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ చైర్మన్, దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పాల్వాయి రవి, కమిటీ చైర్మన్ రామచంద్రరెడ్డి, గౌరవాధ్యక్షుడు గోవర్ధనచారి, యాదయ్య, సీతారాములు, ఉపాధ్యక్షుడు నల్ల శ్రీనివాసు, ప్రధాన కార్యదర్శి సైలేంద్రచారి, గోపాల్‌రెడ్డి, రమేష్, స్వామి, రవి, గోపి, పవన్, నవీన్, శ్రీకాంత్, రాజు, సుదర్శన్, సైదులు, శివ, మాల్యాద్రి, పరమేశు , సుధాకర్‌తో పాటు రాకిల్స్ కాలనీ మహిళలు, చిన్నారులు, పెద్దలు పాల్గొన్నారు.

# గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వాలని రాహుల్ గాంధీ గారికి డా. పెరుమాండ్ల రామకృష్ణ విజ్ఞప్తి





**ఢిల్లీ:**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ గారిని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాదిగ సామాజిక వర్గానికి చెందిన డా. పెరుమాండ్ల రామకృష్ణ కలిసి, గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని కోరుతూ తన బయోడేటాను శ్రీ రాహుల్ గాంధీ గారికి డా. పెరుమాండ్ల రామకృష్ణ సమర్పించారు. ని మాదిగ సంఘాలు, దళిత సంఘాలు, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ సంఘాలతో పాటు ఉద్యోగ సంఘాలు, ప్రజా సంఘాలు, ఉద్యమకారుల సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా పలు విలేకరుల సమావేశాలు నిర్వహిస్తూ తనకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని కోరుతున్న విషయాన్ని రాహుల్ గాంధీ గారికి డా. రామకృష్ణ వివరించారు. కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ముఖ్యనాయకులను కలిసి రామకృష్ణకు ఎంఎల్సీ అవకాశం ఇవ్వాలని కోరుతున్నారన్నారు. విటన్నింటికి సంబంధించిన పూర్తి వివరాలు రాహుల్ గాంధీ గారికి అందజేశారు. రామకృష్ణ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ గారికి డా. పెరుమాండ్ల రామకృష్ణ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# మాజీ జేడీఎం శ్రీనివాస్ ఆస్తులపై ఏసీబీ విచారణ జరిపించాలి: రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చందర్‌రావు డిమాండ్

**?(పరకాల - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 13, 2026)**

?అవినీతి ఆరోపణలతో సస్పెన్షన్‌కు గురైన మాజీ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ (జేడీఎం) ఉప్పుల శ్రీనివాస్ ఆస్తులపై ఏసీబీతో విచారణ జరిపించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చందర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయనపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, అవకతవకలు నిర్ధారణ అయితే ఉద్యోగం నుంచి పూర్తిస్థాయిలో డిస్మిస్ చేయాలని కోరారు.

?ఈ మేరకు హైదరాబాద్‌లోని తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ కార్యాలయంలో చైర్మన్ కోదండరెడ్డిని రైతు సంఘం ప్రతినిధి బృందం మంగళవారం కలసి వినతిపత్రం సమర్పించింది.

?30 ఏళ్ల సర్వీసులో 27 ఏళ్లు వరంగల్‌లోనే: ఈ సందర్భంగా చందర్‌రావు మాట్లాడుతూ.. ఉప్పుల శ్రీనివాస్ తన 30 ఏళ్ల ఉద్యోగ ప్రస్థానంలో సుమారు 27 సంవత్సరాలు వరంగల్ రీజియన్ పరిధిలోనే వివిధ హోదాల్లో పనిచేశారని తెలిపారు. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో రైతులకు చెల్లించాల్సిన గన్నీ సంచుల ఛార్జీలు, దడవాయి ఛార్జీల విషయంలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు.



?రైతులకు రూ.80 కోట్ల మేర నష్టం: 2012 నుంచి 2023 ఏప్రిల్ వరకు గన్నీ సంచుల ఛార్జీల రూపంలో సుమారు రూ.50 నుంచి రూ.60 కోట్లు, దడవాయి ఛార్జీల రూపంలో మరో రూ.10 కోట్లు రైతులకు అందాల్సి ఉందని పేర్కొన్నారు. సీసీఐ పత్తి కొనుగోళ్లకు సంబంధించి 31,94,000 గన్నీ సంచుల వ్యవహారంలో సుమారు రూ.8 కోట్ల మేర రైతులకు నష్టం వాటిల్లిందని ఆరోపిస్తూ, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

?రూ.2 కోట్ల అద్దె ఆదాయానికి గండి: మార్కెట్‌లోని మూడు గోదాముల్లో ఐదు లక్షల గన్నీ సంచులు ఉన్నాయనే కారణంతో గత 13 ఏళ్లుగా గోదాములకు తాళాలు వేసి ఉంచారని, దీంతో మార్కెట్ కమిటీకి సుమారు రూ.2 కోట్ల అద్దె ఆదాయం నష్టం వాటిల్లిందని చందర్‌రావు ఆరోపించారు. రైతులకు రావాల్సిన గన్నీ సంచుల నిధుల చెల్లింపుపై రైతు సంఘం ఇప్పటికే న్యాయస్థానాన్ని ఆశ్రయించిన విషయాన్ని గుర్తుచేశారు.

?బినామీ ధ్రువీకరణలపై చర్యలు: కనీస మద్దతు ధర కింద సీసీఐ పత్తి కొనుగోళ్ల సమయంలో రైతులు, కౌలు రైతుల ధ్రువీకరణ ప్రక్రియలో అక్రమాలు జరిగాయని, బినామీ రైతుల పేర్లతో ధ్రువీకరణలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు.

?కేవలం సస్పెన్షన్‌తోనే సరిపెట్టకుండా శ్రీనివాస్ ఆస్తులపై ఏసీబీ విచారణ జరిపించి, ఆరోపణలు నిర్ధారణ అయితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరగా.. కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు చందర్‌రావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు పానుగంటి నరసయ్య, నార్ల చంద్రశేఖర్, మాదం తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# జన గణనలో ఒక్కరూ మినహాయింపుకు గురికావొద్దు: క్షేత్రస్థాయి సిబ్బందికి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ దిశానిర్దేశం




**( హనుమకొండ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 13, 2026)**

జనాభా గణన రెండో దశను అత్యంత సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని బల్దియా ప్రత్యేకాధికారి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను, సిబ్బందిని సూచించారు. క్షేత్రస్థాయి సిబ్బంది నిబంధనలు, ప్రశ్నావళి, సాంకేతిక అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, కేటాయించిన ప్రాంతాల్లో ప్రతి కుటుంబం మరియు ప్రతి వ్యక్తి వివరాలు స్పష్టంగా నమోదయ్యేలా చూడాలని ఆదేశించారు.

మంగళవారం గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ (+ఔవీజ) ప్రధాన కార్యాలయంలో ఛార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు అక్టోబర్ 13, 14 తేదీల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేశారు.

బ్లాకుల మార్పులు - సాంకేతిక అంశాలపై శిక్షణ: మొదటి దశలో చేపట్టిన గృహాల జాబితా తయారీ బ్లాకులను జనాభా గణన బ్లాకులుగా మార్చడం, వెబ్ పోర్టల్ వినియోగం, బ్లాకుల కేటాయింపు మరియు వివరాల నమోదుపై ఈ సందర్భంగా అవగాహన కల్పించారు.

పక్కాగా వివరాల సేకరణ: ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించడం, మొదటి దశలో దొర్లిన లోపాలను సవరించడం, ప్రశ్నావళిలోని అంశాలను సరిగా నమోదు చేయడం, జనాభా వివరాల్లో వ్యత్యాసాలను గుర్తించి సరిచేయడంపై సిబ్బందికి మార్గదర్శనం చేశారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో సెన్సస్ విభాగం హైదరాబాద్‌కు చెందిన సీహెచ్ సతీష్, జూనియర్ టెక్నికల్ సూపర్‌వైజర్ ప్రశాంత్ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీవో సత్యనారాయణ రెడ్డి, జీడబ్ల్యూఎంసీ అదనపు కమిషనర్ ఇసంపల్లి జోనా, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి తదితరులు పాల్గొన్నారు.

# శరన్నవరాత్రి ఉత్సవాల్లో చంద్రఘంటా దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

**(శాయంపేట - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 13, 2026)**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు మంగళవారం నాడు శాయంపేట ప్రాంతంలోని ఆధ్యాత్మిక క్షేత్రంలో శ్రీ చంద్రఘంటా దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. శాయంపేటలో భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు: శాయంపేటలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. మూడవ రోజు సందర్భంగా



అమ్మవారికి ప్రత్యేక అలంకారాలతో శాస్త్రోక్తంగా అర్చనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తుల విశేష జనసందోహం: ఈ పవిత్రమైన రోజున అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. స్థానిక యువకులు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ వేడుకలతో పరిసర ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట



# భారత కెప్టెన్‌గా భువనేశ్వర్ కుమార్

## హాంకాంగ్ సిక్సెస్ టోర్నీకి సిద్ధమైన టీమిండియా

హాంకాంగ్ సిక్సెస్ టోర్నీ ఆడేందుకు టీమిండియా సిద్ధమైంది. భువనేశ్వర్ కుమార్ సారథ్యంలోని భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. భువనేశ్వర్ కుమార్‌తో పాటు కృనాల్ పాండ్యా, నితీష్ రాణా, శశాంక్ సింగ్, టీ నటరాజన్, రాహుల్ తెవాటియా, రాహుల్ త్రిపాఠి ఈ జట్టులో ఉన్నారు. న్యూజిలాండ్‌తో 2022లో చివరి టీ20 మ్యాచ్ ఆడిన భువనేశ్వర్ కుమార్.. మళ్లీ భారత్ తరఫున ఆడలేదు. ఇన్నాళ్లకు ఐసీసీ ఆమోదం ఉన్న హాంకాంగ్ సిక్సెస్ టోర్నీలో భారత్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. అక్టోబర్ 30 నుంచి నవంబర్ 1 వరకు ఈ టోర్నీ జరగనుంది.ఐసీసీ ఆమోదంతో క్రికెట్ హాంగ్ కాంగ్ ప్రతీ ఏడాది ఈ భిన్నమైన టోర్నీని నిర్వహిస్తుంది. ఈ టోర్నీ ఫార్మాట్, నిబంధనలు.. ఐసీసీ రూల్స్‌కు భిన్నంగా ఉంటాయి. ఈ టోర్నీలో ప్రతీ జట్టులో ఆరుగురు ఆటగాళ్లు మాత్రమే ఉంటారు. బౌలర్, కీపర్ మినహాయించి మైదానంలో నలుగురు ఫీల్డర్లు మాత్రమే ఉంటారు. దాంతో బ్యాటర్లకు పరుగులు చేయడం సులువవుతోంది. ప్రతీ మ్యాచ్ 6 ఓవర్ల చొప్పున జరుగుతుంది. ఒక మ్యాచ్ సగటున 45 నిమిషాల్లోనే పూర్తవుతుంది. వికెట్ కీపర్ మినహా జట్టులోని ఐదుగురు ఆటగాళ్లు తప్పనిసరిగా బౌలింగ్ చేయాలి. ఒక బౌలర్ గరిష్టంగా 2 ఓవర్లు వేయవచ్చు. కానీ వరుసగా వేయడానికి లేదు. మిగిలిన నలుగురు ఆటగాళ్లు తప్పనిసరిగా ఒక్కో ఓవర్ వేయాలి. ఈ ఫార్మాట్ ఆల్‌రౌండర్లకు బాగా కలిసొస్తుంది. ఏ బ్యాటర్ అయినా వ్యక్తిగతంగా 50 పరుగులు పూర్తి చేయగానే నాటౌట్‌గా రిటైర్ కావాలి. ఒకవేళ జట్టులోని 5 వికెట్లు పడిపోతే, నాటౌట్‌గా మిగిలిన చివరి బ్యాటర్ ఒంటరిగానే బ్యాటింగ్ కొనసాగించవచ్చు. అయితే అతనితో పాటు రన్నింగ్ చేయడానికి నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో ఒక రన్నర్ (ఔటైన ఆటగాడు) ఉంటాడు.జట్టు ఇన్నింగ్స్ ముగిసే సమయానికి ఓవర్లు మిగిలి ఉండి, చివరి వికెట్ పడిపోతే, అంతకుముందు 50 పరుగులు చేసి రిటైర్ అయిన బ్యాటర్ మళ్లీ క్రీజ్‌లోకి రావచ్చు. ప్రతి వైడ్ లేదా నో బాల్‌కి ప్రత్యర్థి జట్టుకు 2 పరుగులు అదనంగా ఇస్తారు. సాధారణంగా ఫైనల్ మ్యాచుల్లో మాత్రమే 5 ఓవర్లకు బదులుగా 8 ఓవర్లు లేదా ప్రత్యేక వైవిధ్యమైన రూల్స్ ఉపయోగిస్తుంటారు. ఈ టోర్నీలో భారత్, పాకిస్థాన్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌తో సహా మొత్తం 12 జట్లు పోటీపడుతాయి. ఈ 12 జట్లను 4 గ్రూప్‌లుగా ాశీశ్రీ ా, దీ, జ, ఞ విభజించారు. గ్రూప్ దశలో టాప్ స్థానాల్లో నిలిచే జట్లు నాకౌట్‌కు అర్హత సాధిస్తాయి.







# మహారాష్ట్ర జట్టు కెప్టెన్‌గా పృథ్వీ షా!

టీమిండియా వెటరన్ ఓపెనర్ పృథ్వీ షాకు సారథ్య బాధ్యతలు దక్కాయి. ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ 2026లో అతను మహారాష్ట్ర జట్టును నడిపించనున్నాడు. ఈ టోర్నీ తొలి మ్యాచ్ కోసం మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ తమ జట్టును ప్రకటించింది. రెగ్యులర్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్.. జట్టుకు దూరమవడంతో తొలి మ్యాచ్‌కు పృథ్వీ షాను కెప్టెన్‌గా ఎంపిక చేశారు.రుతురాజ్ గైక్వాడ్ భారత్-ఏ సారథిగా.. పుదెచ్చేరి వేదికగా ఆస్ట్రేలియా-ఏతో మూడు అనధికారిక వన్డేలు ఆడనున్నాడు. ఈ వన్డే సిరీస్ అక్టోబర్ 6, 9, 11 తేదీల్లో జరగనుంది. మహారాష్ట్ర ఆల్‌రౌండర్ అర్షిన్ కురకర్ణి కూడా భారత్- ఏ జట్టులోనే భాగం కావడంతో తొలి మ్యాచ్‌కు దూరమయ్యాడు. అక్టోబర్ 11 నుంచి రంజీ ట్రోఫీ 2026-27 సీజన్ ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక



# సినిమా

CINEMA



# నా వైఫ్ మిస్సింగ్ టీజర్ రిలీజ్

ఎప్పటికప్పుడు ఎగ్జైటింగ్ కంటెంట్ తో సబ్ స్క్రైబర్స్ ను ఎంగేజ్ చేస్తోన్న ఆహా ఓటీటీ ఇప్పుడు మరో ఎగ్జైటింగ్ సిరీస్ ను మన ముందుకు తీసుకొస్తోంది. వరుణ్ సందేశ్, శ్వేతా బసు ప్రధాన పాత్రల్లో ఆహా ఒరిజినల్ నా వైఫ్ మిస్సింగ్ ఈ నెల 22వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. ఈ సిరీస్ తెలుగుతో పాటు తమిళంలోనూ సబ్ స్క్రైబర్స్ కు అందుబాటులో ఉండనుంది. నా వైఫ్ మిస్సింగ్ సిరీస్ ను లైట్ హౌస్ సినీ మ్యాజిక్ బ్యానర్ పై శివ కంఠంనేని నిర్మించారు. స్వాతిప్రకాష్ మంత్రిప్రగడ దర్శకత్వం వహించారు. ఈ రోజు నా వైఫ్ మిస్సింగ్ టీజర్ రిలీజ్ చేశారు. ఈ టీజర్ ఎలా ఉందో చూస్తే -- పెద్దలు కుదిర్చిన సంబంధంతో వైవాహిక జీవితంలోకి అడుగుపెడతారు వరుణ్, శ్వేతా. వారి దాంపత్య జీవితం సంతోషంగా సాగుతూ ఉంటుంది. కానీ టీజర్ లో పెళ్లిచూపుల సమయంలోనే తను వర్జిన్ కాదు అని హీరోయిన్ చెప్పడంతో హీరో షాక్ కు గురైనట్లు చూపించారు. ఆ తర్వాత పోలీస్ స్టేషన్ లో తన వైఫ్ మిస్ అయినట్లు వరుణ్ కంప్లైంట్ ఇవ్వడం క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది. పెళ్లి చూపుల సమయంలో శ్వేత చెప్పింది నిజమేనా, ఆమె మిస్సింగ్ కు కారణాలు ఏంటి, వరుణ్ పోలీసుల సహాయంతో తన భార్య ఎక్కడుందో తెలుసుకోగలిగాడా అనే ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్ తో టీజర్ ఆకట్టుకుంటోంది. కొత్త బంగారు లోకం సినిమాతో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న ఈ జంట.. ఇప్పుడు మరోసారి వెండితెరపై కలిసి కనిపించేందుకు సిద్ధమవుతోంది. కొత్త బంగారు లోకంలో వీరిద్దరి కెమిస్ట్రీ అప్పట్లో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ముఖ్యంగా యువతకు ఈ జోడీ బాగా కనెక్ట్ కావడంతో, వరుణ్ సందేశ్, శ్వేతా బసు ప్రసాద్‌లకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. చాలా కాలం తర్వాత ఈ ఇద్దరూ మరోసారి ఒకే సినిమాలో కనిపించనుండటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.








# 'ఫౌజీ' కంటే ముందు స్పిరిట్..

ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్, రెబల్ స్టార్ ప్రభాస్ చేతిలో నాలుగు సినిమాలు ఉన్నాయి. వాటిలో 'ఫౌజీ', 'స్పిరిట్' సినిమాల చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. అయితే... ఆ సినిమాల విడుదల విషయంలో కాస్త కన్ఫ్యూజన్ నెలకొంది. దానికి ప్రభాస్ తెర దించినట్టు తెలిసింది. థియేటర్లలోకి 'ఫౌజీ' కంటే ముందు 'స్పిరిట్'ను తీసుకు రావాలని ప్లాన్ చేశారట. హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా నటిస్తున్న సినిమా 'ఫౌజీ'. తొలుత ఈ ఏడాది (2026) డిసెంబర్ మొదటి వారంలో విడుదల చేయాలని ప్లాన్ చేశారు. కానీ, ఆ తేదీకి సినిమా రావడం కష్టమని చిత్ర నిర్మాతలలో ఒకరైన 'మైత్రీ మూవీ మేకర్స్' రవిశంకర్ యలమంచిలి తెలిపారు. దాంతో ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'స్పిరిట్' విడుదల సైతం వాయిదా పడే అవకాశాలు ఉన్నాయని ఫిల్మ్ నగర్ సర్కిళ్ళలో వినిపించింది. ఎందుకంటే... ఆ సినిమాను వచ్చే ఏడాది (2027) మార్చి 5న విడుదల చేయడానికి ప్లాన్ చేశారు. డిసెంబర్ నెలలో రావాల్సిన 'ఫౌజీ' రెండు మూడు నెలలు వెనక్కి వెళితే... మార్చి 2027లో విడుదలకు సిద్ధమవుతున్న 'స్పిరిట్' కూడా వెనక్కి వెళుతుందని ట్రేడ్ వర్గాలు భావించాయి. అయితే... 'ఫౌజీ' లేటైనా సరే 'స్పిరిట్' లేట్ కాకూడదని, హను రాఘవపూడి సినిమా కంటే ముందు సందీప్ రెడ్డి వంగా సినిమాను రిలీజ్ చేయాలని ప్రభాస్ డిసైడ్ అయ్యారట. అదీ సంగతి. తన కెరీర్‌లో 24వ సినిమా అనుకున్న 'ఫౌజీ'ని వెనక్కి తీసుకు వెళ్లి... 25వ సినిమా అనుకున్న 'స్పిరిట్'ను ప్రభాస్ ముందుకు తీసుకు వస్తున్నారన్నమాట.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434